


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 14 ఏప్రిల్ 2022 సంపుటి: 03 సంచిక: 210 పేజీలు: 4 వెల: రూ 3-00


## విద్యాశాఖపై సీఎం వైయస్.జగన్ సమీక్ష



అమరావతి విద్యాశాఖపై క్యాంప్ కార్యాలయంలో సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం వైయస్.జగన్ మాట్లాడుతూ నాడు ? నేడు రెండో దశ వేగం పెరగాలి. శరవేగంగా పనులు చేసి.. రెండో విడతను పూర్తిచేయాలి. అధికారులు వేగాన్ని పెంచాలి. రెండోదశ కింద దాదాపు 25వేల స్కూళ్లలో పనులు జరుగుతాయి. ? రెండోదశ నాడు?నేడు పనుల ద్వారా స్కూళ్లలో గణనీయంగా మార్పులు ఈ ఏడాది కనిపించాలి. ప్రభుత్వ వసతి గృహాల్లో కూడా నాడు?నేడు కింద పనులు చేపట్టాలి. నాడు ? నేడు ద్వారా చరిత్రలో ఈ ప్రభుత్వం పేరు, భాగస్వాములైన అధికారుల పేర్లు చిరస్థాయిగా నిలిచిపోతాయి. నాడు ? నేడు రెండోదశ ఖర్చు అంచనా రూ. 11,267 కోట్లు. ఈ విద్యాసంవత్సరంలో 8వ తరగతి ఇంగ్లిషు మాధ్యమంలోకి మారుతుంది. నాడు?నేడు కింద 468 జూనియర్ కళాశాలల్లో పనులు జరుగుతాయి. దీంతోపాటు ప్రతి మండలానికీ 2 జూనియర్ కళాశాలలు ఉండేలా చర్యలు తీసుకోండి. వీటిలో అమ్మాయిలకోసం ప్రత్యేకించి ఒక కాలేజీ ఏర్పాటు కావాలి. దీనిపై కార్యాచరణ తయారుచేయాలని అయన అన్నారు. ఈ జులై నుంచి మొదటి విడతలో మ్యాపింగ్ చేసిన స్కూళ్లు ప్రారంభం అవుతున్నాయి. తగినన్ని తరగతి గదులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. కావాల్సిన తరగతి గదులను శరవేగంగా పూర్తిచేయాలి. అవి పూర్తవుతున్న కొద్దీ దశలవారీగా ఆరు రకాల స్కూళ్లను ప్రారంభించే ప్రక్రియ కొనసాగాలి. 2022 జులై, 2023 జులై, 2024 జులై... ఇలా దశలవారీగా ఈ 6 కేటగిరీల స్కూళ్లు ఏర్పాటు కావాలి. దశలవారీగా ఏర్పాటవుతున్న స్కూళ్లకు అనుగుణంగా సబ్జెక్టుల వారీగా టీచర్లను పెట్టే కార్యక్రమం కూడా చేపట్టాలి. జులై 2024 నాటికి సబ్జెక్టుల వారీగా టీచర్లను పెట్టే కార్యక్రమం పూర్తికావాలని అయన అన్నారు.ప్రతి హైస్కూల్, హైస్కూల్ ప్లస్ స్కూళ్లన్నీ కూడా సీబీఎస్ఈ అఫిలియేషన్తో ఉండాలి. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు. ఇంగ్లిషు పదాల ఉచ్ఛారణపై యాప్ను టీచర్లకు, విద్యార్థులకు అందుబాటులో ఉంచాలన్న సీఎంతల్లిదండ్రుల ఫోన్లలో కూడా ఈ యాప్ అందుబాటులో ఉంచేలా చూడాలని అన్నారు.విద్యావ్యవస్థలో మహిళా పోలీసులు నిర్వర్తించాల్సిన విధులపై సీఎం ఆదేశాలమేరకు అధికారులు ఎస్ఓపీ రూపొందించారు. స్కూళ్లు, కాలేజీల్లో భద్రతపై మహిళా పోలీసులు అవగాహన కల్పించనున్నారు. మహిళా ఉపాధ్యాయులు, బాలికలకు అన్నిరకాల వేధింపులనుంచి రక్షణకోసం దిశ యాప్ను డౌన్లోడ్ చేయించడంతో పాటు వారికి యాప్ వినియోగంపై అవగాహన కల్పించడమే లక్ష్యం. బాల్య వివాహాల నివారణ, మత్తుమందులకు దూరంగా ఉంచడం, పోక్సో యాక్ట్పై అవగాహన, ఫిర్యాదుల బాక్స్ నిర్వహణ పై అవగాహన, జగనన్న గోరుముద్ద, సంపూర్ణ పోషణలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సీఎం ఆదేశించారు. నిర్దేశించిన మెనూ మేరకు పిల్లలకు ఆహారం అందుతుందా?లేదా? అన్నదానిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సీఎం అన్నారు. ఈ సమీక్షా సమావేశానికి సీఎస్ సమీర్ శర్మ, పాఠశాల విద్యాశాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్ కుమార్, ఎస్ఎస్ఏ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ వెట్రిసెల్వి, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## నేను రాజీనామా చేయలేదు.. అవన్నీ అవాస్తవాలే..

తాడేపల్లి: తాను పంపింది ఒక లేఖ అయితే.. రాజీనామా లేఖ అంటూ తప్పుడు ప్రచారం చేశారని ప్రత్యర్థులపై మాజీ మంత్రి మేకతోటి సుచరిత మండిపడ్డారు. తాను రాజీనామా చేయలేదని, అవన్నీ అవాస్తవాలేనని స్పష్టం చేశారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డితో మేకతోటి సుచరిత బుధవారం సుమారు గంటన్నర భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పార్టీలో తనకు వీసమెత్తు అవమానం కూడా జరగలేదన్నారు. జడ్పీటీసీ స్థాయి నుంచి హోంమంత్రి వరకు తనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అవకాశం ఇచ్చారని తెలిపారు. కేబినెట్లో కొంతమందిని మారుస్తామని సీఎం జగన్ ముందే చెప్పారని అన్నారు. కొన్ని రోజులుగా ఆరోగ్య సమస్యల వల్లే ఇంటి నుంచి బయటకు రాలేకపోయానని తెలిపారు. కేబినెట్ పునర్వ్యవస్థీరణలో సీఎం జగన్ నిర్ణయానికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని సుచరిత తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. సీఎం వైఎస్ జగన్ కుటుంబంలో మనిషిగా తనను ఎప్పుడూ ఆదరిస్తారని తెలిపారు. రాజకీయాల్లో ఉన్నంతకాలం సీఎం జగన్ వెంటే ఉంటానని స్పష్టం చేశారు.



## రెవెన్యూ శాఖ మంత్రిగా ధర్మాన ప్రసాదరావు బాధ్యతలు



అమరావతి: రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ మంత్రిగా ధర్మాన ప్రసాదరావు బాధ్యతలు చేపట్టారు. సచివాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, మంత్రిగా అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.గతంలో రెవెన్యూ మంత్రిగా పని చేసిన అనుభవం ఉందని.. తనకు వ్యక్తిగతంగా ఎలాంటి లక్ష్యాలు లేవన్నారు. సీఎం జగన్, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చటమే తన లక్ష్యమన్నారు. సీనియర్ అధికారుల సమన్వయంతో పని చేస్తామని తెలిపారు. "రెవెన్యూ భూ యాజమాన్యానికి సంబంధించిన శాఖ. అందరితో కలిసి టీమ్ వర్క్ చేయటం నాకు అలవాటు. రాష్ట్రం, దేశంలో ఎక్కువగా భూ వివాదాలు ఉన్నాయి. దీనివల్ల ఎకనమికల్ గ్రోత్కు భూమి ఉపయోగపడటం లేదు. ఎక్కువ ల్యాండ్ను ఫ్రీ హోల్డ్ చేస్తే జీడీపీ పెరుగుతుంది. సీఎం జగన్ అందుకే భూ సర్వేకు ప్రాధాన్యత ఇచ్చారు. పీఓటీ యాక్ట్ నుండి తొలగించి నామినల్ ఫీజుల ద్వారా పేదలకు భూములు ఇచ్చారని' మంత్రి ధర్మాన పేర్కొన్నారు. 1983లో మబగం గ్రామ పంచాయతీ సర్పంచ్గా ప్రజా జీవితంలోకి అడుగు పెట్టారు. 1987లో పోలాకి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడిగా పనిచేశారు. 1989లో నరసన్నపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1991?94 మధ్య రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 1994లో ఓడిపోయిన ఆయన 1999, 2004, 2009 ఎన్నికల్లో శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004 నుంచి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలోను, అనంతర మంత్రివర్గాల్లోను 2013 వరకు పనిచేశారు. 2013లో వైఎస్సార్ కాంగ్రెస్పారీ?టలో చేరారు. 2014లో వైఎస్సార్సీపీ తరఫున పోటీచేసి ఓటమి చెందారు. 2019లో వైఎస్సార్సీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందారు. కాంగ్రెస్లో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన వైఎస్సార్సీపీ స్టేట్ జనరల్ సెక్రటరీగా, పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్గా, శ్రీకాకుళం నియోజకవర్గ సమన్వయకర్తగా, తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జిగా, అధికార ప్రతినిధిగా పనిచేశారు.

## ఇంతగా ఆదరాభిమానాలు చూపుతున్న మీకు కృతజ్ఞతలు



పెడన : 'మీ వాడిగా ఉంటా.. మీకు తోడుగా ఉంటా.. సమస్యలు ఏమైనా నేరుగా నా దృష్టికి తీసుకురండి.. ఇంతగా ఆదరాభిమానాలు చూపుతున్న మీకు కృతజ్ఞతలు.. అంటూ గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పెడన ఆనందం వ్యక్తం చేశారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక మొదటిసారి పెడన పట్టణానికి వచ్చిన జోగి రమేష్ మంగళవారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా పురప్రజలు బ్రహ్మరథం పట్టారు. బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు బారులుతీరి నీరాజనాలు పలికారు. అనంతరం పట్టణంలోనికి ప్రవేశించిన మంత్రి వర్యులకు 23వ వార్డులో పురపాలక చైర్పర్సన్ బళ్ల జ్యోత్స్నరాణి, వైస్ చైర్మన్లు ఎండీ ఖాజా, బైలపాటి జ్యోతి, ఫ్లోర్ లీడర్ కటకంప్రసాద్లతో పాటు పలువురు కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షుడు బండారు మల్లికార్జునరావులు స్వాగతం పలికారు. ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ నుంచి పార్టీ కార్యాలయం వరకు ర్యాలీగా నడుచుకుంటూ చేరుకున్నారు. మార్గం మధ్యలో చిన్నారులను, వృద్ధులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చేనేత కార్మికుల నేత సరుల వద్దకు చేరి వారి కష్టంలో కాసేపు పాలు పంచుకున్నారు. మండల కన్వీనర్ కొండవీటి నాగబాబు, ఎంపీపీ రాజులపాటి వాణి, మాజీ ఎంపీపీ అచ్యుతరావు, మార్కెట్ యార్డు చైర్పర్సన్ గరికిపాటి చారుమతి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నిలిచిన రోడ్ షో..

మంత్రి రోడ్డు షో పెడన నుంచి బలిపర్రు, నందమూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో కొనసాగాల్సి ఉండగా.. పెడన పార్టీ కార్యాలయం వరకు వచ్చిన తర్వాత గూడూరు మండలం కోకనారాయణపాలేనికి చెందిన సర్పంచ్ బండి రమేష్ ఆకస్మికంగా గుండెపోటుతో చనిపోవడంతో ర్యాలీని అర్ధంతరంగా నిలిపేశారు.

## పర్యాటక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆర్కే రోజా



అమరావతి: పర్యాటక శాఖ మంత్రిగా ఆర్కే రోజా బాధ్యతలు చేపట్టారు. సచివాలయంలోని తన ఛాంబర్లో ప్రత్యేక పూజలు నిర్వహించి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.రాజకీయ నేపథ్యం: 1999లో టీడీపీ తరఫున ప్రచారం చేయడానికి వచ్చి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 2004లో నగరి నియోజకవర్గం, 2009లో చంద్రగిరి నియోజకవర్గం నుంచి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి ఓటమి పాలయ్యారు. 2014లో వైఎస్సార్సీపీ తరఫున నగరి నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ తరఫున గెలిచారు. 2019 నుంచి 2021 వరకు ఏపీఐఐసీ చైర్మన్గా బ్యాధ్యతలు నిర్వర్తించారు.

## మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన దాడిశెట్టి రాజా



అమరావతి: సెక్రటేరియట్లోని తన ఛాంబర్లో రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రిగా బాధ్యతలు దాడిశెట్టి తీసుకున్నారు. ఆయన తన ఛాంబర్లో బుధవారం ఉదయం కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మంత్రిగా బాధ్యతలు చెప్పట్టారు. కాగా, సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ.. దాడి శెట్టి రాజాను మంత్రి సీటులో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ మినిస్టర్ దాడిశెట్టి రాజా మాట్లాడుతూ.. మంత్రిగా అవకాశం ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం 3వేల కోట్లు రోడ్ల కోసం అప్పులు తెచ్చి ఎన్నికల కోసం ఖర్చు చేశారని విమర్శించారు. చంద్రబాబు చేసిన అప్పులు తీర్చటంతోపాటు కొత్తగా రోడ్లు వేస్తున్నామని తెలిపారు. ఏపీని సింగపూర్, మలేషియా చేస్తామని చెప్పను కానీ.. రోడ్లను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రాజకీయ నేపథ్యం..2008లో ప్రజారాజ్యం పార్టీ జనరల్ సెక్రటరీగా పనిచేశారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి పిలుపు మేరకు 2010లో వైఎస్సార్సీపీలో చేరారు. పార్టీ తుని నియోజకవర్గం కో ఆర్డీనేటర్గా బాధ్యతలు నిర్వర్తించారు. 2014, 2019 ఎన్నికల్లో తుని నియోజకవర్గం నుంచి వైఎస్సార్సీపీ తరఫున శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ప్రభుత్వ విప్గా పనిచేస్తున్నారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో అవకాశం దక్కించుకున్నారు.

## టీటీడీకి పూర్తిస్థాయి ఈవోని ఎందుకు నియమించరు?: సోమిరెడ్డి

అమరావతి: ప్రపంచస్థాయి పుణ్యక్షేత్రాల్లో ప్రఖ్యాతిగాంచిన తిరుమల భక్తులను ఆకర్షించడంలో వాటికన్ సిటీని మించిపోయిందని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ తిరుమలకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులను కొత్త కొత్త నిబంధనలతో అడ్డుకుంటారా? అని ప్రశ్నించారు. వేసవిలో భక్తులతాకిడి అధికంగా ఉంటుందని టీటీడీ పాలకవర్గానికి, అధికారులకు తెలియదా? అన్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు తాగునీరులేక నానా అవస్థలు పడటానికి కారణం అధికారుల నిర్లక్ష్యం కాదా? అని మండిపడ్డారు. తిరుమలక్షేత్రాన్ని అదనపు ఈవో ధర్మారెడ్డికి అప్పగించడమేంటి?.. పూర్తిస్థాయి ఈవోని ఎందుకు నియమించరని సోమిరెడ్డి ప్రభుత్వాన్ని ఉద్దేశించి ప్రశ్నించారు. మద్యం సేవించాడన్న ఆరోపణలు రావడంతో ధర్మారెడ్డిని గతంలో రాజశేఖర్ రెడ్డి తిరుమలక్షేత్రం నుంచి సాగనంపారన్నారు. జగన్ అధికారంలోకి రాగానే మళ్లీ ధర్మారెడ్డికు బాధ్యతలు అప్పగించారని విమర్శించారు. తిరుమలో కలిగిన అసౌకర్యాలకు బాధ్యతవహిస్తూ, ముఖ్యమంత్రి వెంటనే శ్రీవారి భక్తులకు క్షమాపణచెప్పాలని సోమిరెడ్డి డిమాండ్ చేశారు.



## విజయసాయిరెడ్డిని కలిసిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి: రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డిని ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. అమరావతిలో మంగళవారం విజయసాయిరెడ్డిని శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.



# సంపాదకీయం

గురువారం 14 ఏప్రిల్ 2022

## మళ్లీ చైనాను వణికిస్తున్న ఒమిక్రాన్

కరోనా మహమ్మారి మరోసారి చైనాను వణికిస్తోంది. ఎన్నడూ లేనంత తీవ్రంగా ఆ దేశం ఇప్పుడు కోవిడ్-19 సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. అతి పెద్ద నగరం షాంఘై కరోనాతో విలవిల్లాడుతోంది. గత పది రోజులుగా అక్కడ నిత్యం 20 వేల మంది మహమ్మారి బారిన పడుతున్నారు. మంగళవారం కొత్తగా 23,000 కరోనా కేసులు నమోదయ్యాయి. 23 రోజులుగా షాంఘై నగరవాసులు లాక్‌డౌన్‌తో ఆంక్షలతో పోరాడుతున్నారు. నిబంధనల అమలు పేరుతో అధికారులు చేస్తున్న ఓవర్ యాక్షన్‌పై జనం మండిపడుతున్నారు. సోషల్ మీడియా వేదికగా వారు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఇది చూసి ఇతర ప్రాంత ప్రజలు కూడా కలవరం చెందుతున్నారు. తమకూ ఆ పరిస్థితి రావచ్చని వారు భయపడుతున్నారు. మరోవైపు, లాక్‌డౌన్‌లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ప్రజలకు వారిపై నమ్మకం కుదరటం లేదు. బీఏ.2 అనే ఈ ఒమిక్రాన్ కొత్త వేరియంట్ ఇప్పుడు దేశమంతా వ్యాపిస్తోంది. కరోనా విషయంలో చైనా చాలా కఠినంగా వ్యవహరిస్తుందన్న విషయం తెలిసిందే. ఇప్పుడు కూడా ఆంక్షలను అంతే కఠినంగా అమలు చేస్తోంది. చైనాలో అత్యధిక జనాభా కలిగిన షాంఘై నగరం పూర్తిగా లాక్‌డౌన్ లోకి వెళ్లింది. నిత్యావసరాల పంపిణీ విషయంలో ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేసినప్పటికీ ప్రజలు తీవ్ర ఆహార కొరత ఎదుర్కొంటున్నారు. షాంఘై జనాభా రెండు కోట్ల అరవై లక్షలు. ఇది చైనా ఆర్థిక-వాణిజ్య రాజధాని. అత్యంత సంపన్నమైన నగరం. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో ఒకటి. ప్రపంచ ఆర్థిక కేంద్రంగా కూడా వెలుగొందుతున్న ఈ మహానగరం కరోనా కోరల్లో చిక్కుకుని దాదాపు నెల రోజులు కావస్తోంది. కోవిడ్-19 కేసుల దృష్ట్యా షాంఘైలో పరీక్షలు పెరుగుతున్నాయి. ఒక వ్యక్తిని రోజుకు రెండుసార్లు పరీక్షిస్తున్నారు. ఇందుకోసం 50,000 మంది సిబ్బందిని వినియోగిస్తున్నారు. ప్రస్తుత సంక్షోభం వల్ల 23 నగరాలలో దాదాపు 20 కోట్ల మంది తీవ్రంగా ప్రభావిత మయ్యారు. ఈ నగరాలు పూర్తిగానో, పాక్షికంగానో లాక్‌డౌన్ లోకి వెళ్లాయి. నిత్యావసరాల సమస్య తలెత్తి జనం వీధుల్లోకి వస్తున్నారు. దాంతో నిబంధనలను కఠినంగా అమలు చేసేందుకు అధికారులు డ్రోన్‌లు, రోబోల సాయం తీసుకుంటున్నారు. చైనా జీరో కోవిడ్ వ్యూహానికి ఒమిక్రాన్ వేరియంట్ ఎప్పటికప్పుడు సవాలు విసురుతోంది. షాంఘై నగరంలో మార్చి 1 నుంచి 20,000 కోవిడ్ ఇన్ఫెక్షన్లు నమోదయ్యాయి. గత రెండేళ్లలో నమోదైన కేసుల కంటే ఈ మార్చి నెలలో ఎక్కువ కేసులు నమోదు కావటం చైనా పాలకులను కలవరానికి గురిచేసింది. దాంతో, మొదట కేసులు అధికంగా నమోదవుతున్న ప్రాంతాలలో లాక్ డౌన్ విధించారు. క్రమంగా కేసులు పెరగటంతో షాంఘై నగరం మొత్తం లాక్‌డౌన్ లోకి వెళ్లింది. షాంఘై వాసులు తీవ్ర ఆహార కొరత ఎదుర్కొంటున్నారన్న వార్తలు చైనా అంతటా వ్యాపించాయి. దాంతో ఇతర రాష్ట్రాల ప్రజలలో ఆందోళన మొదలైంది. నిత్యావసరాలను కొనేందుకు దుకాణాలకు పరిగెడుతున్నారు. ముందు జాగ్రత్తగా తమకు కావాల్సిన వస్తువులను ఎక్కువగా కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నారు. షాంఘై మాదిరిగానే దేశంలోని ఇతర నగరాలలో ప్రభుత్వం కఠినమైన జీరో-రిస్క్ విధానాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా పలు నగరాలలో ఆంక్షలు కఠినంగా అమలవుతున్నాయి. గ్వాంగ్‌జౌ నగరంలో స్కూళ్లు మూసి ఆన్‌లైన్ కోర్సులు ప్రారంభించారు. అవసరమైతే తప్ప స్థానికులు నగరం విడిచి వెళ్లరాదని హుకుం జారీ అయింది. వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా నిర్ధారణ పరీక్ష చేయించుకోవాల్సి వుంటుంది. నెగెటివ్ వస్తేనే అనుమతిస్తారు. రాజధాని బీజింగ్, తీరప్రాంత నగరం నింగ్బో , నాన్జింగ్ నగరాలలో కూడా కోవిడ్-19 నిబంధనలను, ప్రయాణ పరిమితులను కఠినతరం చేశారు. కరోనా పురిటిగడ్డ అయిన వుహాన్‌లో మెట్రో ప్రయాణీకులు తప్పనిసరిగా కోవిడ్ నెగెటివ్ సర్టిఫికెట్‌ను వెంట ఉంచుకోవాలి. మహమ్మారి తీవ్రత అధికంగా ఉన్న షాంఘై పొరుగు నగరాలు ముందు జాగ్రత్తగా తమ స్వంత ఆంక్షలను విధించాయి. 29 ప్రావిన్సులు, మునిసిపాలిటీలలో కొత్త వేరియంట్ వెలుగు చూసింది. మరోవైపు, షాంఘై,జిలిన్, జియాన్ ప్రజలు ఎదుర్కొంటున్న లాక్-డౌన్ కష్టాలపై అధికారులు స్పందించారు. నిర్వహణాల లోపాల పట్ల ప్రజలకు క్షమాపణ చెప్పారు. వైరస్ వల్ల కలిగే ప్రమాదం కన్నా దాని నియంత్రణకు చేస్తున్న హడావుడితోనే జనం చస్తున్నారంటూ ఆన్‌లైన్ చర్చల్లో తీవ్రమైన ప్రశ్నలు సంధిస్తున్నారు. వైరస్ సోకిన వ్యక్తులలో చాలా మందికి వైరస్ లక్షణాలు లేనందున జీరో-కోవిడ్ విధానం నుంచి ప్రభుత్వం తప్పుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వైద్య వనరులను వృద్ధులకు, వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నవారికి మళ్లించాలని అంటున్నారు. షాంఘైలో మార్చి 1 నుంచి ఇప్పటి వరకు రెండు లక్షలకు పైగా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దేశం మొత్తం మీద సోమవారం 27500 కేసులు నమోదవగా వారిలో 1164 మందికి మాత్రమే వ్యాధి లక్షణాలు కనిపించాయి. మరోవైపు, కరోనా తీవ్రత కొనసాగుతున్నప్పటికీ ఎంపిక చేసిన జోన్లలో అధికారులు లాక్‌డౌన్ ఆంక్షలను సడలిస్తున్నారు. వ్యాప్తి తీవ్రత ఆధారంగా నగరంలోని 16 జిల్లాలను అధికారులు తిరిగి వర్గీకరించారు. గత 14 రోజులలో ఒక్క కేసు కూడా నమోదు కాని వాటని తక్కువ-రిస్క్ కేటగిరీగా ప్రకటించారు. ఇది ఇలావుంటే, కఠిన లాక్‌డౌన్ల నేపథ్యంలో షాంఘైలోని తమ రాయబార కార్యాలయంలో పనిచేసే సాధారణ ఉద్యోగులు వెనక్కి రావాలని అమెరికా ఆదేశించింది.


## అరటికి కేరాఫ్‌గా అనంత

అనంతపురం, ఏప్రిల్ 13,వేరుశనగ పేరు చెబితే వెంటనే గుర్తొచ్చేది అనంత. కానీ ఇప్పుడు నాణ్యమైన అరటితోనూ అనంత గుర్తింపు తెచ్చుకుంది. 'హ్యాపీ బనానా' పేరుతో ఇప్పటికే గల్ఫ్ లాంటి విదేశాలకు ఎగుమతి అవుతున్న 'అనంత' అరటి.. సమీప భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బ్రాండ్ కానుంది. నేషనల్ హార్టికల్చర్ బోర్డు (ఎన్‌హెచ్‌బీ) అనంతపురం జిల్లాను బనానా డెవలప్‌మెంట్ క్లస్టర్‌గా ప్రకటించింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, వివిధ జిల్లాల్లో ఉద్యాన తోటలపై సర్వే నిర్వహించిన ఎన్‌హెచ్‌బీ... కొన్ని ప్రామాణికాల ఆధారంగా 12 జిల్లాల పరిధిలో 7 ఉద్యాన పంటలను గుర్తించింది. అందులో అరటికి సంబంధించి తమిళనాడులోని థేనీ జిల్లాతో పాటు 'అనంత'కు స్థానం కల్పించడం విశేషం. మిగతా వాటి విషయానికి వస్తే... యాపిల్ క్లస్టర్లుగా షోపియాన్ (జమ్మూకాశ్మీర్), కిన్నౌర్ (హిమాచలప్రదేశ్), మామిడి క్లస్టర్లుగా లక్నో (ఉత్తరప్రదేశ్), కచ్ (గుజరాత్), మహబూబ్‌నగర్ జిల్లా (తెలంగాణా) ఉన్నాయి. అలాగే ద్రాక్ష క్లస్టర్‌గా నాసిక్ (మహారాష్ట్ర), ఫైనాపిల్ క్లస్టర్‌గా సిఫాహిజలా (త్రిపుర), దానిమ్మ క్లస్టర్లుగా షోలాపూర్ (మహారాష్ట్ర), చిత్రదుర్గ (కర్ణాటక) ఉండగా పసుపు క్లస్టర్‌గా పశ్చిమ జైంతియాహిల్స్ (మేఘాలయ)ను ప్రకటించారు. మెరుగైన మౌలిక వసతులు, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేవడం ద్వారా దిగుబడి పెరగడంతో పాటు రైతులకు మూడింతల ఆదాయం వచ్చేలా క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అమలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే రూ.270 కోట్లు మంజూరయ్యే అవకాశాలు ఉన్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన అడిషనల్ సెక్రటరీ డాక్టర్ అభిలాక్ష్ లిఖీ తెలిపినట్లు ఉద్యానశాఖ అధికారులు వెల్లడించారు. అందులో ఉత్పత్తి పెంపునకు రూ.116.50 కోట్లు, పంట కోతల తర్వాత యాజమాన్యం, విలువ ఆధారిత ఉత్పత్తుల కోసం రూ.74.75 కోట్లు, మార్కెటింగ్, బ్రాండింగ్, రవాణా వసతుల కోసం రూ.78.70 కోట్లు వెచ్చించడానికి ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు. అరటి తోటలు ఎక్కువగా ఉన్న నార్పల, పుట్లూరు, యల్లనూరు, తాడిపత్రి, పెద్దపప్పూరు, యాడికి తదితర ప్రాంతాల్లో నాణ్యమైన దిగుబడులు, మార్కెటింగ్ వ్యవస్థ కల్పించడానికి రైపనింగ్ ఛాంబర్లు, కోల్ట్‌స్టోరేజీలు, ఎగుమతుల పెంపు కోసం ఇతరత్రా మౌలిక సదుపాయం కల్పించే అవకాశం మెండుగా ఉందని చెబుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు కర్నూలు, వైఎస్సార్ జిల్లాల పరిధిలో కూడా అరటి అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు. దీంతో భవిష్యత్తులో అరటికి కేరాఫ్‌గా 'అనంత' మారుతుందని అంచనా వేస్తున్నారు. అనంతను అరటి క్లస్టర్‌గా ప్రకటించిన నేపథ్యంలో.. నేషనల్ హార్టికల్చర్ బోర్డు (ఎన్‌హెచ్‌బీ)కి చెందిన ఇరువురు అధికారులు బృందం గతేడాది రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించింది. అరటి తోటల సాగు, రైతుల స్థితిగతులపై అధ్యయనం చేసింది. జిల్లాలో వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, భూమి లక్షణాలు, రైతులు అవలంభిస్తున్న యాజమాన్య పద్ధతులు, మార్కెటింగ్, లభిస్తున్న ధర, నికర ఆదాయం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు తదితర వివరాలు సేకరించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది.

## అసంతృప్తి ఎమ్మెల్యేల గురించే హాట్ టాపిక్

విజయవాడ, ఏప్రిల్ 13,ఏపీలో ఇప్పుడంతా జగన్ కేబినెట్లో చోటు దక్కని అసంతృప్తి ఎమ్మెల్యేల గురించే హాట్ టాపిక్ అవుతోంది. పదవి రాలేదని అలిగిన ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిని పిలిచి సీఎం జగన్, పార్టీ దూతలు మాట్లాడుతున్నారు. తాజాగా ఎమ్మెల్యే సామినేని ఉదయభాను మాట్లాడారు. కోటరీ వల్ల తనకు పదవి రాలేదని కామెంట్ చేసిన సంగతి తెలిసిందే. నిన్న ఎన్టీవీతో ఏ విషయాలైతే మాట్లాడానో.. ఆ విషయాలన్నీ సీఎంకు వివరించాను.పార్టీలో కోటరి చేస్తున్న పనుల గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లాను. ఆ కోటరీ వ్యవహారంపై తానూ దృష్టి సారిస్తానని సీఎం హామీ ఇచ్చారు. ప్రస్తుతమున్న సామాజిక సమీకరణాల్లో భాగంగా మంత్రి పదవి ఇవ్వలేకపోయినట్టు సీఎం వివరించారు. పార్టీ అవసరాల కోసం.. పార్టీ బలోపేతం కోసం పని చేస్తాను. 2024 ఎన్నికల్లో మళ్లీ గెలిస్తేనే మాకు భవిష్యత్తు వుంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పని చేస్తానన్నారు.మంత్రి పదవి ఆశించాను.. రాకపోవడంతో కార్యకర్తలు బాధ పడ్డారు. మంత్రి పదవి రాకపోవడంతో కొంచెం బాధపడిన మాట వాస్తవం. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో పార్టీ బలోపేతం చేయాలని సూచించారు. పవన్ కళ్యాణ్ ఏమంటాడో మాకు అనవసరం. చంద్రబాబు చంకలో దూరి పవన్ రాజకీయం చేయాలనుకుంటారు. జనసేన ఓ షేరింగ్ పార్టీ అన్నారు ఉదయభాను.మరో ఎమ్మెల్యే పార్ధసారధి మాట్లాడుతూ.. పార్టీ శ్రేయస్సు, సామాజిక సమీకరణాల దృష్ట్యా కెబినెట్ కూర్పు చేశామని సీఎం చెప్పారు. పార్టీ బాధ్యతలు అప్పజెబుతామని సీఎం చెప్పారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తాం అన్నారు పార్థసారథి. ఇటు మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మంత్రి పదవిపై స్పందించారు. మంత్రాలయంలో నిర్వహించిన వాలంటీర్ల సత్కార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.తమ కుటుంబంలో ఎవ్వరికి మంత్రిపదవి ఇవ్వాలో మీరేనిర్ణయించుకోండి అని సీఎం అడిగితే రెండేళ్ళపాటు వుండే మంత్రిపదవి కన్నా వెనుకబడిన మాప్రాంతాల అభివృద్దే లక్ష్యమని ముఖ్యమంత్రికి వివరించానన్నారు. మంత్రాలయం నియోజకవర్గానికి అవసరమైన లిఫ్ట్ ఇరిగేషన్, పలు అభివృద్ధి నివేదికను అందజేయగా స్పందించిన ముఖ్యమంత్రి వారంరోజుల వ్యవధిలోనే 5 లిఫ్ట్‌ఇరిగేషన్లు మంజూరు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.రాబోయే ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు తాను మంత్రిగా వున్నట్లే అన్నారు. అనంతరం ప్రోత్సాహం కింద ఎంపికైన గ్రామవార్డు సచివాలయ వాలంటీర్లకు సేవారత్న, సేవమిత్ర పథకాలను అందజేసి, శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## నానిలు... అనిల్ ఇక సైలెంటేనా



విజయవాడ, ఏప్రిల్ 13, జగనన్న జగనన్న అంటూ మూడేళ్లు భజన చేశారు. మంత్రులుగా రాష్ట్రమంతా ఊరేగారు. విపక్షంపై విరుచుకుపడ్డారు. నోటికొచ్చినట్టు మాట్లాడారు. తీవ్ర స్థాయిలో మాటల దాడి చేశారు. బూతుల మంత్రిగా మిగిలిపోయారు. ఇంతా చేస్తే.. జగనన్న కోసం అంతగా అబాసుపాలైతే.. ఇప్పుడేం మిగిలింది? ఉన్న మంత్రి పదవి ఊడిపోయింది. 24 మంది రాజీనామాలు చేస్తే.. అందులో 10 మందిని మళ్లీ కేబినెట్‌లోకి తీసుకున్నారు. కానీ, నోరున్న ఆ ముగ్గురికి మాత్రం మరో ఛాన్స్ ఇవ్వలేదు. అసలు నోరే ఎత్తని పెద్దిరెడ్డిని, నోరు తిరగని బొత్సను, పనికిరాని పలువురికి మళ్లీ మంత్రిగా అందలం ఎక్కించారని అంటున్నారు. కానీ.. మూడేళ్లుగా జగనన్న కోసం ఫుల్‌గా ఓవరాక్షన్ చేసిన కొడాలి నాని, పేర్ని నాని, అనిల్‌కుమార్ యాదవ్‌లను మాత్రం పక్కనపెట్టేశారని మండిపడుతున్నారు. మంత్రిగా పనికి రాడనే ముద్ర వేసేసి.. పదవి పీకేసి.. ప్రజల ముందు పరువు తీసేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నమ్ముకున్న ఆ ముగ్గురిని.. జగనన్న నట్టేట ముంచేశారని పార్టీ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఏపీ మినిస్టర్ అంటే.. ఇన్నాళ్లూ ముందుగా గుర్తొచ్చేది కొడాలి నానినే. తన బూతులతో, చేష్టలతో అంతగా పాపులర్ అయ్యారు మరి. సంక్రాంతికి గుడివాడలో క్యాసినో నడిపించి.. గోవా రేంజ్ పాపులారిటీ తీసుకొచ్చారు. ఇక, ప్రెస్‌మీట్లలో అమ్మ మొగుడులాంటి బూతులతో.. టీడీపీ-చంద్రబాబు-లోకేశ్‌లపై తిట్లతో విరుచుకుపడుతూ.. మంత్రి హోదాకున్న ఇమేజ్‌కి తూట్లు పొడుస్తూ.. మహిళలు చెవులు మూసుకునేలా చేస్తూ.. సభ్య సమాజం ముందు దోషిగా నిలుచున్నారు కొడాలి నాని. పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఆయన ఏం పని చేశారో, ఏయే సమీక్షలు నిర్వహించారో ఎవరికీ తెలీదు. కానీ, బూతుల మంత్రిగా మాత్రం అందరికీ సుపరిచితమే. జగన్ కోసం తన ఇమేజ్‌ని అంతగా డ్యామేజ్ చేసుకున్నా.. కొడాలికి మరో ఛాన్స్ ఇవ్వకుండా ద్రోహం చేశారని నాని అభిమానులు లోలోన రగిలిపోతున్నారు. జగన్‌పై విధేయత కన్నా.. కమ్మ కావడమే.. కొడాలిపై వేటుకు కారణమా? అని ప్రశ్నిస్తున్నారు.కొడాలి నాని అనే కాదు. వైఎస్ ఫ్యామిలీకి పెద్ద పాలేరునని తనకు తాను ప్రకటించుకున్న పేర్ని నాని పదవి కూడా పీకేయడంతో జగన్‌పై సొంతపార్టీ నుంచే విమర్శలు వస్తున్నాయి. కాపు మంత్రిగా.. పవన్ కల్యాణ్‌ను ఎప్పటికప్పుడు సెటైర్లతో కుమ్మేస్తూ.. సినిమా వాళ్లను తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ తిప్పిస్తూ.. మంత్రిగా జగన్‌ను మెప్పించిన పేర్ని నానిని సైతం పక్కన పెట్టేయడం దారుణం అంటున్నారు. ఇప్పుడిక పీకేను పీకే ఛాన్స్ ఏ మంత్రికి ఇస్తారో?ఇక, ఇరిగేషన్ మినిస్టర్‌గా ఎవరికీ తెలీని, నోరేసుకుని పడే మంత్రిగా అందరికీ తెలిసిన అనిల్ కుమార్ యాదవ్‌కు సైతం జగనన్న హ్యాండివ్వడం ఆసక్తికరం. అసలు, అనిల్‌కుమార్‌కు మొదటిసారి మంత్రి పదవి ఇవ్వడమే ఆశ్చర్యం అయితే, ప్రాజెక్టుల విషయంలో ఆయన చేసిందేమీ లేకపోవడం, అంతా సీఎం ఆఫీసు కనుసన్నల్లోనే ఫైల్స్ అన్నీ కదలడం.. అనిల్ కేవలం ఓ రబ్బర్ స్టాంప్‌గా మిగలడం అందరికీ తెలిసిందే. ఆయన మంత్రిగా పనికిరాకపోయినా.. కనీసం టీడీపీపై విమర్శలు చేసేందుకైతే పనికొచ్చేవాడని అంటున్నారు. ఆ కోణంలోనైనా ఆయనకు మళ్లీ ఛాన్స్ ఇస్తారనుకున్నా.. జగనన్న అనిల్‌ను అమరావతిలో అడ్రస్ లేకుండా చేసి నెల్లూరుకు పార్సిల్ చేసేశారని అంటున్నారు. అసలేమాత్రం అర్హత లేకున్నా.. తమను మంత్రిగా అందలం ఎక్కించారనే విషయం ఆ ముగ్గురికీ అర్థమయ్యే ఉంటుంది. అందుకే, ఇప్పుడు పదవి పోయినా.. వాళ్లెవరూ నోరెత్తడం లేదు. మిగతా వారిలా అలగడమో, రచ్చ చేయడమో చేయట్లేదు. కనీసం, తమ నాయకుడి కోసం వారి అనుచరులు కూడా రోడ్డెక్కలేదు. వాళ్లకీ తెలుసు తమ నేతకు అంత సీన్ లేదని. అందుకే, జగనన్న ఆ ముగ్గురిని కరివేపాకులా వాడుకొని వదిలేశారని అంటున్నారు. భవిష్యత్తులో కొడాలి నాని, పేర్ని నాని, అనిల్‌కుమార్ యాదవ్‌లకు ఏ ఇతర పదవులు ఇచ్చినా అవి మంత్రి పదవులతో మాత్రం సాటి రావు.

## ధరలు తగ్గించాలని సిపిఐ అందోళన

నరసాపురం పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండల సచివాలయం వద్ద ఉదయం 10 గంటలకు పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ కరెంట్ చార్జీలు నిత్యావసర ధరలు తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో సచివాలయ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం సిపిఐ నాయకులు నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ ఇబ్బడి ముబ్బడిగా పెంచుతున్న పెట్రోల్ డీజిల్ ధరలు ను జీ ఎస్ టి లోకి తీసుకు వచ్చి , అడ్డగోలుగా పెంచిన విద్యుత్ చార్జీలు ను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు వంట గ్యాస్ సిలిండర్ల ధరలు , కరెంటు బిల్లులు మోత తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పాలకుల పై తీవ్ర పద జాలం తో దూసిస్తున్నట్లు తెలిపారు .. నిత్యం పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయని . రాష్ట్రం లో జగన్ మోహన్ రెడ్డి విద్యుత్ చార్జీలు , ఇంటి పన్ను , నీటి పన్ను, చెత్త పన్ను లు విధిస్తూ నమ్మిన ప్రజలకు ద్రోహం చేశారని. రాష్ట్ర ముఖ్య మంత్రి తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించి , చెత్త పన్ను లు , నీటి పన్ను లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంఘాలతో అనంతరం సచివాలయం కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నెక్కంటి క్రాంతికుమార్ ఆరేటి మృత్యుంజయులు తదితరులు పాల్గొన్నారు.

### కార్ ఆక్సిడెంట్ ఆరుగురికి గాయాలు

కడప మైదుకూరు నంద్యాల రోడ్ లోని బైపాస్ శ్రీ నగరం, ద్వారక నగరం మధ్య కార్ యాక్సిడెంట్ మహారాష్ట్ర నుండి కారులో తిరుమలకు దర్శనం వెళ్లి తిరుగు ప్రయాణంలో తమ ప్రాంతానికి వెళ్లే సమయంలో ముందు వెళ్తున్న లారీని కారు ఢీకొంది. ఘటనలో కార్ లో ఉన్న 6 మంది కి స్వల్ప గాయాలు అయ్యాయి. కారు పూర్తిగా ఇంజన్ భాగం నుజ్జు అయింది. సంఘటన స్థలానికి చాపాడు పోలీసుల చేరుకున్నారు. ప్రమాదం బుధవారం ఉదయం ఏడు గంటలకు ప్రమాదం జరిగినట్లు డ్రైవర్ నిద్ర లో ఉన్నట్లు సమాచారం.

## పుట్టపర్తిలో మరో సెజ్

అనంతపురం, ఏప్రిల్ 13, పరిశ్రమల ఖిల్లాగా ఖ్యాతి పొందిన శ్రీ సత్యసాయి జిల్లాలో మరో పెద్ద సెజ్ (స్పెషల్ ఎకనామిక్ జోన్) ఏర్పాటు కానుంది. చిలమత్తూరు మండలం టేకులోడు వద్ద 880 ఎకరాల్లో అందుబాటులోకి రానుంది. కర్ణాటక రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న చిలమత్తూరు మండలం బెంగళూరుకు కేవలం 100 కి.మీ దూరంలోనే ఉండటంతో పారిశ్రామికవేత్తలు ఇక్కడ పరిశ్రమలు పెట్టేందుకు ఆసక్తి చూపే అవకాశాలు మెండుగా ఉన్నాయి. సెజ్ ఏర్పాటు ద్వారా భూములు కోల్పోయే రైతులు తొలుత ధర తక్కువ ఇస్తారేమే అని లోలోన ఆందోళన చెందారు. అంతే కాకుండా 880 ఎకరాల్లో పట్టా భూములు కేవలం 174 ఎకరాలు మాత్రమే ఉండగా, మిగిలినదంతా అసైన్‌మెంట్ భూమే. అయితే ఎలాంటి పక్షపాతమూ కనబరచకుండా భూమి కోల్పోయే ప్రతి రైతుకూ పరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అది కూడా కళ్లు చెదిరే రీతిలో ఎకరాకు రూ.25 లక్షల చొప్పున చెల్లించాలని నిర్ణయించడంతో అన్నదాతల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నిర్ణయించిన మేర రైతులకు పరిహారం అందించేందుకు ప్రభుత్వానికి అధికారులు నివేదికలు పంపారు. ప్రభుత్వం సెజ్ ఏర్పాటు కోసం భూ సేకరణ చేస్తోందన్న విషయం బయటకు రాగానే టేకులోడు పరిసర ప్రాంతాల్లో భూములకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. ప్రభుత్వమే రూ. 25 లక్షలు ప్రకటించడంతో చుట్టుపక్కల భూములను మూడు రెట్లు అధికంగా చెల్లించి కొనుగోలు చేసేందుకు పలువురు ఆసక్తి కనబరుస్తున్నారు. టేకులోడు సమీపంలో ఏర్పాటు చేస్తున్న సెజ్‌కు రెండు జాతీయ రహదారుల కనెక్టివిటీ ఉంది. అటు 544ఈ జాతీయ రహదారి పూణే జాతీయ రహదారికి, ఇటు 44 వ జాతీయ రహదారి బెంగళూరు, హైదరాబాద్‌కు కనెక్టివిటీ కలిగిఉంది. దీంతో ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు పెద్ద ఎత్తున పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం ఖాయంగా కనిపిస్తోంది. మరోవైపు కియా కార్ల తయారీ పరిశ్రమ, నాసిన్ ట్రైనింగ్ సంస్థ, ఇండజ్ జీన్ వ్యాక్సిన్ కేంద్రం వంటి పరిశ్రమలు దగ్గరగా ఉండటం కూడా ప్రధాన అనుకూలతలుగా మారనున్నాయి. సెజ్ కార్యరూపం దాల్చితే ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి దొరకనుంది. బయట రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేసే బాధ తప్పుతుంది. దీంతో నిరుద్యోగులకు సెజ్‌ల ఏర్పాటు కల్పతరువుగా మారనుంది.

## పశ్చిమ వైసీపీలో లుకలుకలు

ఏలూరు, ఏప్రిల్ 13, పశ్చిమగోదావరి జిల్లాలో వైసీపీకి తిరుగే లేకుండా పోయింది. 2019 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో ఉండి, పాలకొల్లు తప్ప అన్ని స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలంలో వైసీపీలో వర్గ పోరు తారస్థాయికి చేరింది. సాక్షాత్తు వైసీపీ ఎంపీటీసీ చంపుతానని అదే పార్టీకి చెందిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెదిరిస్తున్నాడంటూ, ప్రాణ రక్షణ కావాలని నేరుగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లికి ఎంపీటీసీ బజారయ్యను శ్రీరామనవమి రోజున అదే గ్రామానికి చెందిన శ్రీను, నాగు అనే వ్యక్తులు కత్తులు చేత బట్టి చంపడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఎంపీటీసీ బజారయ్య కనిపించకపోవడంతో అతని ఇంటి సమీపంలో ఉన్న అతని స్నేహితుడి స్వీట్ షాపుని ధ్వంసం చేశారని ఎంపీటీసీ బజారయ్య నేరుగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారుఅంతేకాక గతంలో కూడా తనను చంపేందుకు ప్రయత్నించారని, తన రాజకీయ ఎదుగుదల ఓర్వ లేని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజబాబు తనను చంపించేందుకు ప్రయత్నిస్తున్నట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలా వైసీపీలోనే రెండు వర్గాలు చంపుకునే స్థాయికి వెళ్లే అక్కడ వర్గపోరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.అయితే ఇక్కడ జి కొత్తపల్లిలో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రెండు వర్గాలు కొనసాగుతున్నాయి. అయితే ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో, ఎంపీటీసీ ఎన్నికల్లో బజారయ్య వర్గానికి చెందినవారే గెలుపొందడంతో తమ ఆధిపత్యం తగ్గిపోయిందని భావించిన సదరు నేతలు ఎంపీటీసీ బజారయ్యాను అడ్డు తప్పించాలని చూస్తున్నారని, ప్రాణ రక్షణ కల్పించాలని ఎస్పీని కోరినట్లు తెలిపారు

## ఆర్టీసీ బస్సు రూటు ఎటు

రాజమండ్రి, ఏప్రిల్ 13, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అతి పెద్ద ఆర్టీసీ రీజియన్ రాజమహేంద్రవరం. జిల్లాల పునర్విభజన తరువాత ఈ జిల్లా మూడు జిల్లాలవ్వడంతో రాజమహేంద్రవరం రీజియన్ విభజనపై ఉద్యోగ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. ఇప్పుడు రీజియన్ కూడా మూడు రీజియన్లు అవుతుందా ? లేకుంటే డిపోల వారీగా విభజన జరుగుతుందా? అనేది ఆర్టీసీలో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రాజమహేంద్రవరం కేంద్రంగా ఆర్టీసీ రీజియన్ పనిచేస్తోంది. రీజినల్ మేనేజర్ రాజమహేంద్రవరంలోనే ఉంటున్నారుజిల్లాల విభజనకు ముందున్న రీజియన్ పరిధిలో తొమ్మిది డిపోలు ఉన్నాయి. విభజన అనంతరం రాజమహేంద్రవరం కేంద్రంగా ఏర్పడ్డ తూర్పుగోదావరి జిల్లా పరిధిలోకి పశ్చిమగోదావరి జిల్లా నుంచి మూడు నియోజకవర్గాలు చేరాయి. కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల్లో కొవ్వూరు, నిడదవోలులో డిపోలు ఉన్నాయి. ఇప్పుడు ఆ రెండు డిపోలు రాజమహేంద్రవరం రీజియన్ పరిధిలోకి రావడంతో డిపోల సంఖ్య 11కు చేరింది. రీజియన్ స్థాయిలో 11 డిపోల విభజనపై కసరత్తు మొదలైంది. జిల్లాల పునర్విభజన తరువాత కోనసీమ జిల్లా పరిధిలోకి నాలుగు ఆర్టీసీ డిపోలు (అమలాపురం, రాజోలు, రావులపాలెం, రామచంద్రాపురం) వస్తాయంటున్నారు. కాకినాడ జిల్లా పరిధిలోకి మూడు డిపోలు (కాకినాడ, తుని, ఏలేశ్వరం)తీసుకురానున్నారు. రాజమహేంద్రవరం కేంద్రంగా ఏర్పడ్డ తూర్పుగోదావరి జిల్లా పరిధిలోకి (రాజమహేంద్రవరం, గోకవరం, కొవ్వూరు, నిడదవోలు) డిపోలు రానున్నాయి. ప్రస్తుతం ఆర్టీసీలో ప్రాథమికంగా జరిపిన విభజనలో తూర్పుగోదావరి జిల్లాలో మిగిలిన జిల్లాల్లో కంటే ఒక డిపో అదనంగా వచ్చేలా కనిపిస్తోంది. ఉమ్మడి జిల్లాలోని రాజమహేంద్రవరం రీజియన్‌కు రోజూ కోటి రూపాయల పైనే ఆదాయం వస్తోంది. ఇందులో అత్యధికంగా కాకినాడ డిపో పరిధిలో తిరిగే 171 బస్సుల ద్వారా వస్తోంది. ఈ బస్సులు 75,722 కిలోమీటర్లు తిరిగి రూ.26 లక్షల ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయి.ఆదాయంలో మూడో స్థానం రాజమహేంద్రవరం డిపోలో కనిపిస్తోంది. ఈ డిపో పరిధిలో 141 బస్సులు 54,828 కిలోమీటర్లు తిరుగుతున్నాయి. ఫలితంగా రూ.17 లక్షల ఆదాయం వస్తోంది. ఆదాయం, బస్సులు, ఉద్యోగుల సంఖ్య ఆధారంగా ఆర్టీసీలో విభజన జరుగుతుందని అభిప్రాయపడుతున్నారు. జిల్లాల వారీగా విభజించి ఈ మేరకు వివరాలను విజయవాడ బస్సు భవన్‌కు ఇప్పటికే పంపారు. ఈ ప్రక్రియ పూర్తి కావడంతో అధికారికంగా విభజన ప్రకటన ఎప్పుడు వెలువడుతుందా? అని 3501 మంది ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. సహజంగా ఆర్టీసీలో ఏళ్ల తరబడి ఒకే డిపో పరిధిలో పనిచేస్తున్న వారే అధికం.

# సచివాలయాల దగ్గర కాళీ సిలిండర్లతో ధర్నా

## సీపీఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్

నంద్యాల - నంద్యాల జిల్లా కేంద్రంలో బుధవారం నాడు కాళీ సిలిండర్లతో సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ప్రజలపై పెను భారాలు మోపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరికి నిరసనగా సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మూడవరోజు నంద్యాల పట్టణంలోని 5 సచివాలయాల దగ్గర కాళీ సిలిండర్ల తో ధర్నా నిర్వహించి అనంతరం సచివాలయ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు డి శ్రీనివాసులు భూమని శ్రీనివాసులు సిపిఐ శాఖా కార్యదర్శులు దప్పు ఖలీల్ కరీముల్లా ఉన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో లేనప్పుడు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి నమ్మబలికి అధికారంలోకి వచ్చిన తర్వాత వోడ్డు దాటేంత వరకు ఓడ మల్లన్న వోడ్డు దాటిన తర్వాత బోడి మల్లన్న అన్న చందంగా ఉన్న విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు . కరోనా లో అనేక కష్టనష్టాలు అనుభవించిన ప్రజలపై మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నారని. ఇప్పటికైనా ప్రజల జీవనోపాధికి ఇబ్బంది గా మారిన పెట్రోల్. డీజిల్ . గ్యాస్. వంట నూనె ధరలు. విద్యుత్ చార్జీలు. ఆస్తి. నీటి పన్నుల పెంపు ను ఉపసంహరించుకోవాలని సిపిఐ గా డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు.

# లారీ ఓ బైకు ఢీ..ఇద్దరు యువకులు మృతి

కొత్తగూడెం ఏప్రిల్ 13 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని మణుగూరులో వేగంగా దూసుకొచ్చిన లారీ ఓ బైకును వెనక నుంచి ఢీకొట్టింది. దీంతో మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. మృతులను అశ్వాపురం మండలానికి చెందిన ఆసిఫ్ పాషా, భీష్మ రెడ్డిగా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుమల లో సర్వదర్శనం స్లాట్ విధానాన్ని రద్దు

తిరుమల ఏప్రిల్ 13 తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తడంతో సర్వదర్శనం స్లాట్ విధానాన్ని రద్దు చేస్తున్నామని టీటీడీ అదనపు ఈవో ధర్మారెడ్డి అన్నారు. కరోనాకు ముందున్న విధాన్ని తిరిగి ప్రవేశపెడుతున్నామని చెప్పారు. వైకుంఠంలో వేచివున్న భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రద్దీవల్ల 20 నుంచి 30 గంటల పాటు వేచిఉండాల్సి వస్తున్నదని చెప్పారు. వైకుంఠం-2, క్యూలైన్లను ఆయన పరిశీలించారు.కాగా, టికెట్లు లేకుండా వచ్చేవారితో క్యూలైన్లు కిటకిటలాడుతున్నాయి. వైకుంఠం-2 వెలుపల క్యూలైన్లలో భక్తులు బారులు తీరుతున్నారు. టికెట్లు లేకుండా నేరుగా వచ్చిన భక్తులకు నేటినుంచి దర్శనం కల్పించనున్నారు. తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో మూడు రోజులపాటు ఆర్జిత సేవలను టీటీడీ నిలిపివేసింది. అదేవిధంగా వీఐపీ బ్రేక్ దర్శనాలను కూడా రద్దుచేసింది.

# తిరుమల లో భక్తుల ఇబ్బందులు ఇప్పటికీ పరిష్కారం కాలేదు

విజయవాడ తిరుమల లో భక్తుల ఇబ్బందులు ఇప్పటికీ పరిష్కారం కాలేదని టీడీపీ నేత, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ పయ్యావునల కేశవ్ ఆరోపించారు. లక్ష మందికి ఏర్పాట్లు చేయగలిగే టీటీడీ....ఇప్పుడు భక్తులకు చలువ పందిళ్ళ కూడా ఎందుకు వెయ్యలేదు? కొండమీద 1500 గదులు కేటాయించక పోవడానికి కారణం ఏంటి? సీఎం వస్తారని టీటీడీ జేఈఆవో ఎప్పుడో పోయి ఒంటిమిట్ట లో కూర్చున్నారు. అసంబద్ధ నిర్ణయాల వల్లనే ఈ ఇబ్బందులు. రాజకీయాలకు అతీతంగా తిరుమల కోసం అంతా పోరాడాల్సిన పరిస్థితి వస్తుంది. కొండ మీద పరిస్థితి చూసి ఇతర ప్రాంతాలలోని భక్తులు దర్శనానికి వెళ్ళాలి అంటే భయపడే పరిస్థితి తీసుకువచ్చారు. టీటీడీ యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి...భక్తులు సంతృప్తి వ్యక్తం చేసే పరిస్థితి తీసుకురావాలని అయన అన్నారు.

# వేసవిలో అయోధ్యకు ప్రత్యేక రైళ్లు

లక్నో, ఏప్రిల్ 13, ప్రతిసారీ మాదిరిగానే ఈసారి కూడా వేసవి కాలం ప్రారంభం కాగానే రైళ్లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో పాటు పెళ్లిళ్ల సీజన్ కావడంతో రైళ్లలో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇదొక్కటే కాదు వేసవి ( సెలవుల తర్వాత కూడా కుటుంబం మొత్తంతో ప్రయాణించడానికి రైల్ టిక్కెట్లు బుక్ చేసుకుంటున్నారు. ఈ విషయాలన్నింటి దృష్ట్యా భారతీయ రైల్వే అనేక సదుపాయాలను ఏర్పాటు చేస్తుంటుంది. వేసవి ప్రత్యేక రైళ్లను ఒకదాని తర్వాత ఒకటి నడుపుతోంది. తద్వారా ప్రయాణీకులు సౌకర్యవంతమైన ప్రయాణం కోసం రైళ్లలో ముందుగానే సీట్లను బుక్ చేసుకోవచ్చు. రైల్వే శాఖ వివరాల ప్రకారం.. బాపుధామ్ మోతిహారి నుండి అయోధ్య కాంట్ మధ్య, ఊటు నుండి మాల్దా టౌన్ మధ్య వేసవి ప్రత్యేక రైలు నడుపుతోంది. ఈ రెండు వేసవి ప్రత్యేక రైళ్లకు సంబంధించిన పూర్తి వివరాలను రైల్వే వెల్లడించింది.రైలు నం. 05517/05518 బాపుధామ్ మోతిహారి ? అయోధ్య కాంట్ ? బాపుధామ్ మోతిహారి ఎక్స్‌ప్రెస్: బీహార్‌లోని బాపుధామ్ మోతిహారి నుండి ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య కాంట్ మధ్య నడిచే రైలు నంబర్ 05517 ఏప్రిల్ 23, 30, మే 7వ తేదీలలో బాపుధామ్ మోతిహారి నుండి రాత్రి 9.12 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6.25 గంటలకు అయోధ్య కాంట్‌కు చేరుకుంటుంది. అదేవిధంగా తిరుగు ప్రయాణంలో అయోధ్య కాంట్ నుండి బాపుధామ్ మోతిహారి మధ్య నడిచే 05518 రైలు.. అయోధ్య కాంట్ నుండి ఏప్రిల్ 24, మే 1, మే 8వ తేదీల్లో రాత్రి 10.45 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.00 గంటలకు బాపుధామ్ మోతిహారి చేరుకుంటుంది.బాపుధామ్ మోతిహారి నుండి అయోధ్య కాంట్ వరకు నడుస్తున్న ఈ ప్రత్యేక రైలు ప్రయాణంలో సగౌలి, బెట్టియా, నర్కటియాగంజ్, బగాహా, సిస్వా బజార్, కప్తంగంజ్, గోరఖ్‌పూర్, ఖలీలాబాద్, బస్తీ, మాన్కాపూర్, అయోధ్య రైల్వే స్టేషన్‌లలో ఆగుతుంది. ఈ ప్రత్యేక రైలులో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ క్లాస్, ఎస్ఎల్ఆర్ క్లాస్ మొత్తం 21 కోచ్‌లు ఉంటాయి.రైలు నెం. 01031, ఊటు-మాల్దా టౌన్ సమ్మర్ స్పెషల్ రైలు ఏప్రిల్ 11 నుండి జూన్ 6 వరకు ప్రతి సోమవారం ఉదయం 11.05 గంటలకు ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ నుండి బయలుదేరుతుంది. మంగళవారం మధ్యాహ్నం 1.40 గంటలకు పాట్నా జంక్షన్ నుండి మరుసటి రోజు మధ్యాహ్నం 12.45 గంటలకు బయలుదేరుతుంది. బుధవారం మాల్దా టౌన్‌కు చేరుకుంటారు.

# ఉక్రెయిన్ పై వెనక్కి తగ్గేది లేదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13, (న్యూస్ పల్స్) ఉక్రెయిన్‌పై ప్రత్యేక సైనిక చర్య కొనసాగి తీరుతుందని రష్యా అధినేత పుతిన్ మరోమారు స్పష్టం చేశాడు. అంతర్జాతీయ సమాజం ఎంతగా బెదిరించినా, ఎన్ని ఆంక్షలు విధించినా లెక్క చేయబోమన్నారు. ఆంక్షల దాడిని తట్టుకుని నిలబడగలిగే శక్తి సామర్థ్యాలు తమకు ఉన్నాయన్నారు. రష్యాపై విధించిన ఆంక్షలు చివరాఖరికి బూమరాంగ్ అవుతాయని, నష్టపోయేది ప్రపంచ దేశాలేనని చెప్పుకొచ్చారు. రష్యా, బెలారస్ ఎరువుల ఎగుమతులపై నిషేధించం విధించడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా వాటి ధరలు పెరుగుతాయని, పర్యవసానంగా అంతర్జాతీయ ఆహార కొరతకు, వలసలకు దారి తీస్తుందని పుతిన్ వివరించారు. ప్రపంచ దేశాలతో కలిసిమెలిసి ఉండాలన్నదే తమ అభిమతమని, కాకపోతే కొన్ని విదేశీ శక్తులు తమను ఏకాకిని చేయాలనుకుంటున్నాయని, వారి కోరిక ఏనాటికి నెరవేరబోదని పుతిన్ అన్నారు. రష్యా వంటి అతి పెద్ద దేశాన్ని ఒంటరి చేయడం దుర్లభమన్నారు. తమకు సహకరించే దేశాలతో కలిసి పని చేస్తామని చెప్పారు. ఇప్పటికైనా పశ్చిమ దేశాలు వాస్తవ పరిస్థితులను తెలుసుకుని సరైన నిర్ణయాలు తీసుకోవాలని సలహా ఇచ్చారు. ఉక్రెయిన్‌లో నయా నాజీయిజం, జాతీయ అతివాదం పెరిగిపోయాయని, ఈ కారణంగానే తమ దేశ భద్రత కోసమే ఉక్రెయిన్‌పై సైనిక చర్య తీసుకోవలసి వస్తున్నదని తెలిపారు. ఇంతకు మించి తమకు మరో ప్రత్యామ్నాయం లేదన్నారు.అంతర్జాతీయ సమాజం ఎంతగా చెప్పిచూస్తున్నా పుతిన్ పట్టించుకోవడం లేదు. తన తప్పేమీ లేదంటున్నారు. ఉక్రెయిన్ వెనకడుగు వేయడం వల్లే చర్చల్లో ప్రతిష్టంభన నెలకొందని అంటున్నారు. తూర్పు ఉక్రెయిన్‌లోని డాన్‌బాస్ ప్రజలకు ఆదుకోవడమే తమ లక్ష్యమని, అక్కడి ప్రజల సమస్యలకు శాంతియుత పరిష్కారం చూపేందుకు ఉక్రెయిన్ నిరాకరిస్తున్నదని పుతిన్ వివరించారు. అయితే పుతిన్ చెబుతున్నదంతా అవాస్తవమని అంటోంది ఉక్రెయిన్. తన యుద్ధోన్మాదంతో చెలరేగిపోతున్న పుతిన్ తన దుందుడుగు చేష్టలను సమర్థించుకోవడానికి తప్పంతా అవతలివారి మీద నెట్టివేస్తున్నారని ఉక్రెయిన్ ఆరోపిస్తుంది. పశ్చిమ దేశాల అభిప్రాయం కూడా ఇలాగే ఉంది. ఉక్రెయిన్‌పై సైనిక చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాయి. అమాయక ప్రజల ఉసురు తీసుకుంటున్నారని మండిపడుతున్నాయి. ఉక్రెయిన్‌ను మరుభూమిగా మార్చాలనుకుంటున్నారని తిట్టిపోస్తున్నాయి. యుద్ధం కారణంగా ఎంతో మంది ఉక్రెయిన్‌ను వదిలి పరాయి దేశాలలో తలదాచుకుంటున్నారని చెబుతున్నాయి. ఇదిలా ఉంటే ఉక్రెయిన్‌లోని మేరియుపోల్ నగరంపై రష్యా రసాయిన దాడి జరిపించిదన్న వార్తలు ప్రపంచదేశాలను ఉలిక్కిపడేలా చేశాయి. మానవ రహిత విమానం ద్వారా విష పదార్థాన్ని రష్యా సైన్యం జారవిడిచిందని అమెరికాకు చెందిన సీఎన్ఎన్ చానెల్ పేర్కొంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మాత్రం రసాయన దాడిపై పెదవి విప్పడం లేదు. ఒకవేళ రష్యా నిజంగానే రసాయనదాడికి పాల్పడితే మాత్రం తదుపరి ఏం చేయాలో తమకు తెలుసని ఇంగ్లాండ్ అంటోంది.రష్యా అధినేత పుతిన్ మాత్రం ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఉక్రెయిన్ దాసోహమని అనేంత వరకు సైనిక చర్యను కొనసాగించాలనే అనుకుంటున్నారు. యుద్ధంపై చాలా సీరియస్‌గా ఉన్నారాయన.

# పేదల నడ్డీ విరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

## బాబా ఫక్రుద్దీన్ సీపీఐ జిల్లా కార్యదర్శి



నంద్యాల మహనంది మండలం అబ్బీపురం గ్రామంలో బుధవారం నాడు కేంద్ర. రాష్ట్ర.ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ పెంచిన పెట్రోలు డీజిల్. వంట గ్యాస్. ధరలు విద్యుత్ ఛార్జీలు. చెత్త. పన్నుల పెంపును. వ్యతిరేకిస్తూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ప్రదర్శన గా బయల్దేరి గ్రామ సచివాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సచివాలయ డిజిటల్ అసిస్టెంట్..జహీర్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.బాబా ఫక్రుద్దీన్. సిపిఐ మండల కార్యదర్శి ఆర్ సామేలు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మహానంది మండలం నాయకులు రాముడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూకేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం. రాష్ట్రంలోని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కరోనా కష్టాలతో అల్లాడుతున్న ప్రజానీకంపై అధిక ధరలు. కరెంటు చార్జీలు పెంపు.పన్ను భారాలు మోపుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణ బిల్లు ఫిబ్రవరి 2020 కి తలోగ్గిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర విధించే విషమ షరతులకు లోబడి ఆంధ్రప్రదేశ్లో విద్యుత్ సంస్కరణలకు శ్రీకారం చుట్టి విద్యుత్ ధరలను మరోమారు పెంచుతూ రాష్ట్ర ప్రజలపై 4,300 కోట్ల అదనపు భారం మోపడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలు డీజిల్ వంటగ్యాస్ ధరను తగ్గించి జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని. వంట నూనెలు నిత్యావసర ధరలను అదుపు చేయాలని. విద్యుత్ చార్జీలు ఆస్తి. నీటి.చెత్త పన్ను. భారాలను విరమించాలని. డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు. సురేష్.లక్ష్మయ్య రవి ఆంజనేయులు.అంజి. మహానంది.వెంకటేశ్వర్లు. మహిళా నాయకురాళ్లు నీలవేణి. లక్ష్మి దేవి. మల్లమ్మ. ఈరమ్మ.సుబ్బలక్ష్మి.లక్ష్మి. రాణి దేవి.జ్యోతి.తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ సర్టిఫికెట్ల గుట్టు రట్టు

విజయవాడ, ఏప్రిల్ 13, తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థులను ఫేక్ సర్టిఫికేట్లతో విదేశాలకు పంపిస్తామంటూ కన్సల్టెన్సీ చేస్తున్న మోసాన్ని బట్టబయలు చేసింది అమెరికన్ ఎంబసీ. విజయవాడలోని స్ప్రింగ్ ఫీల్డ్ ఓవర్సీస్ కన్సల్టెంట్స్ పేరుతో ఫేక్ సర్టిఫికేట్లతో విదేశాలకు పంపిస్తున్నారు. ఇందులో ప్రధాన వ్యక్తిగా ముళ్లపూడి కేశవ్ ను గుర్తించారు. మంగళవారం ఢిల్లీకి చెందిన స్పెషల్ పోలీస్ ఫోర్స్.. విజయవాడ వచ్చి స్ప్రింగ్ ఫీల్డ్ కన్సల్టెన్సీలో తనిఖీలు నిర్వహించింది. ప్రాథమికంగా కీలక ఆధారాలు దొరికినట్లు సమాచారం. స్ప్రింగ్ ఫీల్డ్ ఓవర్సీస్ కన్సల్టెన్సీకు వెళ్లి సేకరిస్తుండగా మీడియా మిత్రులను బయటకుపంపి.. సిబ్బంది అక్కడి నుంచి పారిపోయారు. ఆ కంపెనీ ఎండీ కేశవ్ ఫోన్ స్విచాఫ్ చేసి అందుబాటులో లేకుండాపోయారు. తమకు జరిగిన అన్యాయంపై నిలదీదసేందుకు బాధిత తల్లిదండ్రులు స్ప్రింగ్ ఫీల్డ్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ చుట్టూ తిరుగుతున్నారు.విద్యార్థులు తమ వీసా ఇంటర్వ్యూల కోసం హైదరాబాద్ లేదా చెన్నైలోని కాన్సులేట్‌లకు సమీపంలో ఉన్న న్యూ ఢిల్లీలోని యుఎస్ ఎంబసీని ఎంచుకున్నారు. యుఎస్ ఎంబసీ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులలో పత్రాలను సమర్పించేటప్పుడు తాము క్లెయిమ్ చేసిన కంపెనీలలో తాము ఎప్పుడూ పని చేయలేదని విద్యార్థులు తెలిపారని అధికారులు తెలిపారు. యుఎస్‌లో విద్యా ఖర్చులకు తమ వద్ద తగినంత నిధులు ఉన్నాయని వీసా అధికారులను ఆకట్టుకోవడానికి భారీ డిపాజిట్లను క్లెయిమ్ చేయడానికి బ్యాంక్ బ్యాలెన్స్ గణాంకాలు చూపించి కూడా మోసం చేసినట్లుగా తేలిందన్నారు.నకిలీ వర్క్ ఎక్స్‌పీరియన్స్ డాక్యుమెంట్లను ఏర్పాటు చేసి వీసా వచ్చేంత వరకు తమ బ్యాంకుల్లో డబ్బును డిపాజిట్ చేసేందుకు ఏజెంట్లు ?1 నుంచి ?2 లక్షల వరకు వసూలు చేశారని అరెస్టయిన విద్యార్థులు పోలీసులకు వెల్లడించారు. కొన్ని ఎ కంపెనీలు నకిలీ పని అనుభవాన్ని అందించడానికి ? 5,000 కంటే తక్కువ వసూలు చేశాయి.25 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న కన్సల్టెంట్ నిషిధర్ బొర్రా నకిలీ పత్రాలను సమర్పించడంపై ఆశావహులను హెచ్చరించాడు. ఎందుకంటే వారు సులభంగా పట్టుబడతారు. నిజాయితీగా ఇంటర్వ్యూకు హాజరు కాకుండా ఈ మార్గాన్ని ఎంచుకోమని విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఒప్పించే ఏజెంట్లను ఆయన తప్పుపట్టారు. "నిజాయితీ రాయబార కార్యాలయాల్లో చెల్లిస్తుంది మరియు మోసం కాదు," అని అతను చెప్పాడు. యుఎస్ ఎంబసీని మోసం చేయడానికి ఇటువంటి ప్రయత్నాలు వారు వచ్చిన నగరాలపై కూడా ప్రతిబింబిస్తాయి.

# రామయ్య కల్యాణోత్సవం సమన్వయంతో విజయవంతం చేయాలి.......

కడప ఏప్రిల్ 13,కడపజిల్లా ఒంటిమిట్టలో ఈ నెల 15వ తేదీ నిర్వహించనున్న శ్రీ కోదండ రామ స్వామి వారి కల్యాణోత్సవం టీటీడీ, జిల్లా అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని టీటీడీ జెఈవో వీరబ్రహ్మం చెప్పారు. కల్యాణానికి హాజరయ్యే భక్తులకు చిన్న ఇబ్బంది కూడా ఎదురు కాకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వై ఎస్ ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ, జిల్లా ఎస్పీ కేకే అన్బురాజన్, కడప ఆర్డీఓ ధర్మచంద్రా రెడ్డి, జిల్లా అధికారులు, టిటిడి అధికారులతో కలసి బుధవారం ఆయన కల్యాణోత్సవం వేదిక వద్ద ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వీర బ్రహ్మం మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కల్యాణోత్సవం వేదిక వద్ద కు చేరుకునేందుకు అనువైన ఏర్పాట్లు, ప్రముఖులు, అత్యంత ప్రముఖుల ఎంట్రీ పాయింట్, పబ్లిక్ ఎంట్రీ పాయింట్, వారి సీటింగ్ ఏర్పాట్లు, ప్రసాదాల వితరణ పాయింట్లు, బ్యారికేడింగ్ ప్లాన్, పార్కింగ్ , టాయిలెట్స్ తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చామన్నారు. కోదండరామస్వామి వారి కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు వివిఐపి, విఐపిలు, అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇందుకు తగినట్లుగా పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. కళ్యాణ వేదిక ప్రాంగణంలో అన్న ప్రసాదాల పంపిణీ కేంద్రాలను పరిశీలించి తగు సూచనలు చేశామన్నారు. అలాగే విఐపి వివిఐపి సంబంధించి ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ, ఎక్కడ చిన్న పొరపాటు కూడా జరగకుండా ప్రణాళికతో పనులు చేపట్టాలని అధికారుల ను ఆదేశించామన్నారు.జిల్లా ఎస్పీ కేకే అన్బురాజన్ మాట్లాడుతూ, శ్రీ రాముల కళ్యాణోత్సవానికి గట్టి భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా భద్రతను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.

## ధరలు, విద్యుత్ ఛార్జీలు,ఆస్తి,నీటి, చెత్త పన్ను పెంపును వ్యతిరేకిస్తూ వార్డు సచివాలయం ముందు ఆందోళన

ఎమ్మిగనూరు పట్టణంలో రాష్ట్రవ్యాప్తంగా పెంచిన పెంచిన అన్ని రకాల పనులు తగ్గించాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఎమ్మిగనూరు పట్టణంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో 5,6,7,26 వార్డు సచివాలయం ముందు ధర్నా అనంతరం వార్డు కార్యదర్శులకు బీరప్ప,ఆంజనేయులు, లోకేష్ నాయుడు, రామకృష్ణలకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కార్యదర్శి ఎ. తిమ్మగురుడు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యం.సత్యన్న, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి బాలరాజు, తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విపరీతంగా అన్ని రకాల పన్నులు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారని, ముఖ్యంగా డీజిల్,పెట్రోల్,గ్యాస్, విద్యుత్ చార్జీలు, ఇవే కాకుండా నిత్యావసర ధరలు పెంచడంతో ప్రజలు తినడానికి తిండి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కరోనా నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న జనంపై ఈ పద్ధతిలో ధరలు పెంచి ఆకలితో అలమటించే ఈ విధంగా ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయని వారు విమర్శించారు. కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పెంచిన నిత్యావసర ధరలతో పాటు గ్యాస్, విద్యుత్,డీజిల్, పెట్రోల్ విద్యుత్, ఛార్జీలు తగ్గించాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రజా సంఘాల నాయకులు కేసీ జబ్బర్,సరస్వతి, నరసమ్మ,కళావతి కాజా,మల్లికార్జున గౌడ్, నరసింహ గౌడ్,వీరాంజి గౌడు,వీరేష్,వీరేంద్ర,శివ, ఆంతోని,నాగరాజు,నాగేంద్ర, రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దూళిపాళ్లపై కేసు నమోదు

గుంటూరుటీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే, దూళిపాళ్ల నరేంద్రపై కేసు నమోదు అయ్యింది. దూళిపాళ్లతో పాటు మరో 92 మందిపై పెదకాకాని పోలీసులు కేసు నమోదు చేశారు. పెదకాకాని శివాలయంలో మాంసాహారం వంటకాలపై టీడీపీ ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. ఈఓ కార్యాలయం వద్ద దూళిపాళ్ల బైఠాయించి నిరసన తెలిపారు. ఆ సమయంలో పోలీసులు బలవంతంగా అందోళనకారులను బయటకు పంపారు. ఈ నిరసనపై దేవదాయ శాఖ సిబ్బంది ఫిర్యాదు మేరకు పెదకాకాని పోలీసులు కేసు నమోదు చేశారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో ప్రజలు భాగస్వాములు కావాలి

విశాఖపట్నం విశాఖ నగరాన్ని స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు, స్వచ్ఛ భారత్ అంబాసిడర్ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు కోరారు. బుధవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని స్వచ్ఛభారత్ కు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన పాటల సీడీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ పోటీలో విశాఖ నగరం ప్రథమ స్థానంలో ఉంటే మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది అన్నారు.వార్డు స్థాయి ప్రజలకు సైతం చెత్త సేకరణ ఏ విధంగా చేపట్టాలని అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా పాటల సీడీని ఆవిష్కరించి అని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గాయని ప్రభాస్ శర్మతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

# ప్రారంభమైన శ్రీ ఆది చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

బద్వేలు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లి గ్రామం జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ ఆది చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈనెల 20వ తేదీ వరకు జరుగుతాయని దేవాదాయ శాఖ అధికారి రాధాకృష్ణ తెలిపారు బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ధ్వజారోహణం నిర్వహించి విశ్వ సేన పూజ మూల వారు లకు రక్షాబంధనం చేసి ఇ అనంతరం ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు చేశారు స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు జరిపారు అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు గ్రామోత్సవంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రంగారెడ్డి ధర్మ కర్తలు రంగారెడ్డి గ్రామ పెద్దలు అర్చకులు పాల్గొన్నారు

# రేషన్ బియ్యం వద్దంటే డబ్బులు

అమరావతి రాష్ట్ర ప్రభుత్వం మరో వెసులుబాటు కల్పించింది. ఇకమీదట రేషన్ కార్డుదారులు అవసరమైతే బియ్యం తీసుకోవచ్చు. వద్దంటే ప్రభుత్వం నిర్ణయించిన మేరకు డబ్బులు ఇస్తుంది. మే నెల నుంచి నగదు బదిలీ కార్యక్రమం అమలు దిశగా పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. అంగీకరించిన కార్డుదారులకు బియ్యానికి బదులుగా ప్రతి నెలా నగదు పంపిణీ చేస్తారు. తొలుత జీవీఎంసీ పరిధిలోని అనకాపల్లి, గాజువాక ప్రాంతాలతో పాటు నర్సాపురం, నంద్యాల, కాకినాడ ప్రాంతాలలో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. కిలోకు ?12 నుంచి ?15 మధ్య ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. 2నెలలు నగదు తీసుకున్నా, ఆ తర్వాతి నెలలో బియ్యం కావాలంటే తీసుకోవచ్చు.

# రైలులో బాంబు కలకలం

## ఉత్తుత్తిదేని తేల్చిన పోలీసులు

హనుమకొండ విశాఖ నుంచి సికింద్రాబాద్ వచ్చే రైళ్లలో బాంబు పెట్టినట్లు బెదిరింపు ఫోన్కాల్ కలకలం రేపింది. ఈ మేరకు ఓ అజ్ఞాత వ్యక్తి డయల్ 100కు ఫోన్ చేశాడు. ఆగంతకుడి ఫోన్కాల్తో ఈ మార్గంలోని రైల్వే పోలీసులు అప్రమత్తమయ్యారు. స్థానిక పోలీసు బాంబు బృందాలతో కాజీపేటలో లోకమాన్య, చర్లపల్లి వద్ద కోనార్క్ ఎక్స్ప్రెస్లను నిలిపివేసి తనిఖీలు చేపట్టారు. రైలు బోగీల్లోని అనుమానాస్పద వస్తువులు, బ్యాగులను జాగిలాలతో తనిఖీలు చేశారు. భువనేశ్వర్ నుంచి ముంబయి వెళ్తున్న కోనార్క్ ఎక్స్ప్రెస్లో బాంబుకు సంబంధించి ఆనవాళ్లు లేకపోవడంతో రైలును పంపేశారు. అనంతరం బెదిరింపును పోలీసులు ఫేక్ కాల్గా తేల్చారు. మరోవైపు బాంబు బెదిరింపు కాల్తో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఎలాంటి బాంబ్ దొరకకపోవడంతో ప్రయాణికులు. అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

# మొదటి సమావేశానికి బొత్సా డుమ్మా...

విజయవాడ, ఏప్రిల్ 13,బొత్స సత్యనారాయణకు విద్యాశాఖ ఇవ్వడంపై తీవ్ర విమర్శలు, సెటైర్లు వస్తున్నాయి. గతంలో ఓ నేషనల్ మీడియాతో బొత్స ఇంగ్లీషులో మాట్లాడిన పాత వీడియో కొత్తగా వైరల్ అవుతోంది. ఆ వీడియోలో బొత్స గారి బ్రోకెన్ ఇంగ్లీష్‌పై తెగ కామెంట్లు, సెటైర్లు వేస్తున్నారు నెటిజన్లు. సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోలింగ్ నడుస్తోంది. బీఏ చదివిన బొత్స.. విద్యాశాఖ మంత్రి కావడం విద్యార్థుల కర్మ అంటూ తెగ చర్చ నడుస్తోంది. ప్రజలు అనుకుంటున్నట్టే.. మంత్రి బొత్స తీరు కూడా ఉన్నట్టుంది. సీఎం జగన్ విద్యాశాఖపై నిర్వహించిన తొలి సమీక్షకు ఆ శాఖ మంత్రి బొత్స దుమ్మా కొట్టడం విమర్శల పాలవుతోంది.మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ అనంతరం తొలిసారిగా విద్యాశాఖపై సీఎం జగన్ నిర్వహించిన సమీక్షకు మంత్రి బొత్స సత్యనారాయణ హాజరుకాలేదు. విద్యార్థుల పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లు సహా ఇతర అంశాలపై సీఎం సమీక్ష ఏర్పాటు చేశారు. అయితే, తన గౌర్హాజరుపై బొత్స సత్యనారాయణ ముందుగానే.. సీఎం కార్యాలయానికి సమాచారం ఇచ్చినట్టు చెబుతున్నారు. తన సోదరుడి కుమార్తె వివాహ ఏర్పాట్లలో బిజీగా ఉన్నందున సమీక్షకు హాజరుకాలేనని బొత్స చెప్పినట్టు తెలుస్తోంది. పరీక్షలపై విద్యాశాఖ సమీక్ష కంటే.. బంధువుల పెళ్లి ఏర్పాట్లు ముఖ్యమా అంటున్నారు కొందరు.

## మంత్రి రాజన్న దొరకు ఎంపి శుభాకాంక్షలు

విశాఖపట్నం మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి మొట్టమొదటి సారిగా విశాఖపట్నం జిల్లా విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి, గిరిజన శాఖ మంత్రి పీడక రాజన్న దొర ను అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన తమదైన శైలిలో గిరిజన యువతీయువకుల అభివృద్ధి కొరకు రాజన్న దొర పాలన సాగాలని ఆకాంక్షిస్తున్నటు ఎంపీ తెలిపారు.

# ప్లాస్టిక్ బియ్యం కాదు.. ఫార్టిఫైడ్ బియ్యం

కర్నూలు ఏప్రిల్ 13 ( విభారె) : కార్డు దారులకు పంపిణీ చేస్తున్న ఫార్టిఫైడ్ బియ్యం ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే బలవర్ధకమైన బియ్యం అని, ఇవి ప్లాస్టిక్ బియ్యం కాదని, ప్రజలు ఎటువంటి అపోహపడకుండా ఈ బలవర్ధకమైన ఫార్టిఫైడ్ బియ్యాన్ని ఉపయోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారుప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ నెల 2022 నుండి ఎంపిక చేసిన ఐదు జిల్లాలలో (కర్నూలు కూడా ఇందులో ఉన్నది) బలవర్ధకమైన (ఫార్టిఫైడ్) బియ్యం పంపిణీ చేయాలని ఉత్తర్వులు ఇచ్చిందని, ఆ మేరకు వీటిని పంపిణీ చేయడం జరుగుతోందన్నారు .. ఈ విషయం వివిధ దినపత్రికలలో కూడా ప్రచురితమయిందన్నారు.. ఈ బియ్యంలో అక్కడక్కడా తెల్లగా కన్పిస్తున్న బియ్యం గింజలు చూసి ప్రజలు ప్లాస్టిక్ బియ్యము అని అపోహ పడుతున్నట్లు పలు దినపత్రికల్లో వార్తలు ప్రచురితం అవుతున్నాయన్నారు . కానీ ఇవి ప్లాస్టిక్ బియ్యం కాదన్నారు .ఈ ఫార్టిఫైడ్ బియ్యం లో రక్తహీనత నివారించుట కొరకు ఐరన్, ఫోలిక్ ఆమ్లం, విటమిన్-బి.12 మొదలైన పోషకాలు కలిగి వ్యాధినిరోధక శక్తిని పెంచుతుందని, ఇది ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే బలవర్ధకమైన బియ్యం అని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

**ఫార్టిఫైడ్ బియ్యం ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే బలవర్ధకమైన బియ్యం**
**ప్రజలు ఎటువంటి అపోహపడవద్దు..ఈ బలవర్ధకమైన బియ్యాన్ని ఉపయోగించుకోవాలి**
**జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి విజ్ఞప్తి**

పత్రికలు, ప్రసార మాధ్యమాలు కూడా ప్రజలు అపోహలకు గురి కాకుండా ఈ అంశంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ కోరారు. ఇకనుండి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఫార్టిఫైడ్ బియ్యాన్ని మాత్రమే పంపిణీ చేయాలని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించాయన్నారు. ఈ బియ్యాన్ని వండేటప్పుడు కొద్దిగా నీరు తగ్గించి వండితే అన్నం బాగా ఉ ంటుందని, 2-3 పర్యాయాలు వండితే నీళ్ళు (ఎసరు) ఎన్ని వేయాలో తెలిసిపోతుందని జాయింట్ కలెక్టర్ వివరించారు . ప్రజలు అపోహ పడకుండా ఈ బలవర్ధకమైన బియ్యాన్ని ఉపయోగించుకోవాలని, ప్లాస్టిక్ బియ్యం అని ప్రచారం చేస్తున్న అవాస్తవాలను నమ్మవద్దని సంబంధిత కార్డుదారులను, వినియోగదారులకు జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు

## "వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే కాటసాని...!!!'



'ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి-అధికారులతో ఎమ్మెల్యే కాటసానిఈరోజు పాణ్యం నియోజకవర్గ పరిధిలోని, కల్లూరు అర్బన్:37 వ వార్డులో పర్యటించిన మన ప్రియతమ నాయకులు, పాణ్యం ఎమ్మెల్యే మరియు టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ.కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు...వార్డులో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లారు స్థానిక వార్డ్ కార్పొరేటర్ అయిషా సిద్దిఖా, మరియు నాయకులు.ఎమ్మెల్యే గారు సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించి,త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు...ఈ కార్యక్రమంలో...37 వ వార్డ్ కార్పొరేటర్ అయిషా సిద్దిఖా, వార్డులోని వైఎస్సార్ సీపీ నాయకులు షరీఫ్,గోరంట్ల మాధవస్వామి, ఖాదర్,శేఖర్,భాస్కర్ రెడ్డి,మాబుసా,ఎల్లయ్య,ఆశీర్వాదం, చంద్రశేఖర్, ఆచారి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి.



కర్నూలు ( విభారె) ఏప్రిల్ 13.:- పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని మేరీ చంద్రిక జాయింట్ డైరెక్టర్ , పదవ తరగతి పరీక్షల రాష్ట్ర అబ్జర్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన అడిటోరియంలో మేరీ చంద్రిక జాయింట్ డైరెక్టర్ , పదవ తరగతి పరీక్షల రాష్ట్ర అబ్జర్వర్ , కర్నూలు, నంద్యాల ఆఖా లు

**విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాసేలా చూడండి.**
**మేరీ చంద్రిక జాయింట్ డైరెక్టర్ , పదవ తరగతి పరీక్షల రాష్ట్ర అబ్జర్వర్**

రంగారెడ్డి, సత్యనారాయణలు ఉమ్మడి జిల్లాలు కర్నూలు, నంద్యాల లో జరిగే 2022 పదవ తరగతి పరీక్షలు నిర్వహించు సిబ్బందికి వన్ డే ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. మేరీ చంద్రిక , ఆఖా లు మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలలో నిర్వహించే సిబ్బంది పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాసేలా చూడాలని పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు రాసే విద్యార్థులకు మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని , పరీక్షలకు హాజరైన వారివి గైర్హాజరైన వారివి వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు . క్వశ్చన్ పేపర్స్ ఇచ్చేటప్పుడు ఆన్సర్ పేపర్స్ తీసుకునేటప్పుడు పాటించవలసిన నియమాలను గురించి కూడా తెలియజేశామన్నారు. ప్రోగ్రాంలో కోడింగ్ గురించి కూడా తెలియజేశామన్నారు. పరీక్ష కేంద్రాల్లో కి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించమన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. క్వశ్చన్ పేపర్స్ 23వ తేదీన ఆయా పోలీస్ స్టేషన్ కు చేరుతాయని అక్కడి నుంచి రూట్ ప్రకారంగా పరీక్ష కేంద్రాలకు చేరవేయడం జరుగుతుందన్నారు. సిబ్బంది అందరూ సమన్వయంతో వ్యవహరించి పదో తరగతి పరీక్షలను విజయవంతంగా జరుపుదామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ సులోచన, ఏడి ప్రకాష్ రెడ్డి, ఎం ఈ ఓ లు, ప్రధానోపాధ్యాయులు, సి సి ఓ లు, ఏ సి ఓ లు ఇన్విజిలేటర్ స్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోండి




ఈరోజు కర్నూలు లోని ఆర్ఆర్ హాస్పిటల్ లో ఆర్ఆర్ హాస్పిటల్ లయన్స్ క్లబ్ పి.డి.జి డాక్టర్ బాల మద్దయ్య గారు,యమ్.జే. యఫ్. యల్. యన్ వై.నాగేశ్వరరావు యాదవ్ గారు, విభిన్న ప్రతిభావంతుల నాయకులు ఎల్లప్ప గారు, లైన్స్ క్లబ్ లీడర్స్ శశిపాని గారు,అయ్యన్న యాదవ్ గారు, కృత్రిమ చేతులు ఉచితంగా మార్చు కార్యక్రమంలో కర్నూలు నంద్యాల జిల్లావాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ నాయకులు మాట్లాడుతూ:-లయన్స్ క్లబ్ కర్నూలు ఫోర్ట్ వారిచే పూణెలో ఉ న్న "ఇనాలి ఫౌండేషన్" వారి ద్వారాచేతులు లేని వారికి, ప్రమాదవశాత్తు

**:-వై.నాగేశ్వరరావు యాదవ్**
**లయన్స్ క్లబ్ డిస్టిక్ సెకండ్ వైస్ గవర్నర్**
**జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**
**రాష్ట్రం గొర్రెల పెంపకం దారుల ఫెడరేషన్ ఛైర్మన్**

చేతులు తెగిపోయిన వారికి (మణికట్టు నుండిమోచేయి క్రింది వరకు) కరెంటు ఛార్జింగ్ చే పనిచేసే కృత్రిమ చేతులు ఉచితముగా అమర్చుకార్యక్రమము 2022 ఏప్రిల్ నెల 17 వ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కర్నూలు పట్టణములోని ఆర్. ఆర్. హాస్పిటల్ దగ్గర ఏర్పాటు చేయబోవుచున్నాము. కుత్రిమ చేతుల ఎలక్ట్రానిక్ పరికరాల ఉ చిత క్యాంప్ నిర్వహించడం జరుగుతుంది. ఈ క్యాంపు లో ఎంతో విలువైన సహాయ పరికరాలను చేతులు మోచేతి కింది భాగం నాలుగు అంగుళాల వరకు ఉన్నవారికి ఈ అవకాశం కలదు. ఇవి ఉచితంగా పంపిణీ చేయబోతున్నాము. కాబట్టి కర్నూలు, నంద్యాల, జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు అందరు కూడా ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేసుకుంటున్నాము. ఈ సహాయ పరికరాలు ఉపయోగించుకునేవారు అందరు చేతులు ఎలా ఉన్నాయో అలాగే మీరు కూడా మీ పనులు చేసుకోవడానికి ఉపయోగపడతాయి.

## ఐ న్యూస్ రిపోర్టర్ సాయి శ్రీనివాస్ ఆకస్మిక మృతి

**సంతాపం తెలిపిన జర్నలిస్టులు**

ఎమ్మిగనూరుఏప్రిల్13 :- ఎమ్మిగనూరు పట్టణంలోఐ న్యూస్ రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తున్న సాయి శ్రీనివాస్ అనారోగ్యంతోమృతి చెందారు. విషయం తెలుసుకున్న సీనియర్ జర్నలిస్టుల కె ఎం డి.ఫారూఖ్, శరత్,ఎస్ కె.షబ్బీర్, గిప్సన్, అబ్దుల్ రజాక్,బి. ప్రసాద్,చంద్రశేఖర్, మకబుల్ , అశోక్ , సీనియర్, జర్నలిస్టులు,జర్నలిస్టులు తదితరులు పాల్గొని ఆయన భౌతికాయన్ని సందర్శించి పూలమాలలు వేసి సంతాపం తెలిపి,నివాళులు అర్పించారు.




# వైరల్ గా మారుతున్న ఎన్టీఆర్ పాట

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ తొలిసారి కలిసి నటించిన చిత్రం 'ట్రిపుల్ ఆర్' ఎట్టకేలకు మార్చి 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన విషయం తెలిసిందే. దాదాపు మూడున్నరేళ్లుగా ఈ చిత్రం రిలీజ్ కోసం యావత్ దేశ వ్యాప్తంగా వున్న ప్రేక్షకులు అభిమానులు ఎదురుచూశారు. జక్కన్న అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ మూవీ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా రికార్డులు సృష్టిస్తూ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్రని తిరిగరాస్తోంది. ఇప్పటికే పీకె బాహుబలి రికార్డుల్ని సమం చేసిన సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తున్న ఈ చిత్రం తాజాగా 1000 కోట్ల మైలు రాయిని దాటేసి సరికొత్త రికార్డుల దిశగా దూసుకుపోతోంది.ఫస్ట్ వీక్ లో 700 కోట్లకు మించి కలెక్ట్ చేసిన 'ట్రిపుల్ ఆర్' సెకండ్ వీక్ లో దాదాపు 260 కోట్ల మేర వసూళ్లని రాబట్టింది. మూడవ వారంలోకి అడుగుపెట్టిన ఈ చిత్రం త్వరలో మరిన్ని రికార్డుల్ని తిరగరాయడం ఖాయం అని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. హిందీ బెల్ట్ లో ఈ మూవీ ఇప్పటి వరకు 231 కోట్లకు మించి వసూళ్లని రాబట్టింది. రానున్న రోజుల్లో ఈ ఫిగర్ మారింతగా మారే అవకాశం వుందని అక్కడి ట్రేడ్ అనలిస్ట్ లు అంటున్నారు. ఈ మూవీపై ఈ రేంజ్ క్రేజ్ కి ప్రధాన కారణం.. రామ్ చరణ్ ఎన్టీఆర్ ల పాత్రలని రాజమౌళి మలిచిన తీరు వారిపై చిత్రీకరించిన ఇంట్రడక్షన్ సీన్ లతో పాటు ఇంటర్ వెల్ బ్లాక్ క్లైమాక్స్ ఘట్టాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. సగటు ప్రేక్షకులకు రోమాంచిత అనుభూతిని కలిగిస్తుండటంతో అన్ని వర్గాల ప్రేక్షకులతో పాటు మాస్ ఆడియన్స్ ఈ చిత్రానికి ఐదు భాషల్లోనూ బ్రహ్మరథం పడుతున్నారు. దీంతో ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా వసూళ్ల పరంగా సంచలనం సృష్టిస్తోంది. ఇక ఈ మూవీకి ఎన్టీఆర్ పై చిత్రీకరించిన పాట కూడా ప్రస్తుతం వైరల్ అవుతూ సినిమాకు మరింత క్రేజ్ ని తెచ్చిపెడుతోంది. ఎన్టీఆర్ ని బంధించి చరణ్ బ్రిటీష్ అధికారికగా దండిస్తున్న నేపథ్యంలో వచ్చే 'కొమురం భీముడో కొమురం భీముడో..' పాట సినిమా రిలీజ్ తరువాత మరింత వైరల్ గా మారడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. సుద్దాల అశోక్ తేజ సాహిత్యం అందించిన ఈ పాటని కీరవాణి తనయుడు యువ సంగీత దర్శకుడు కాలభైరవ ఆలపించారు. గత కొన్నేళ్ల క్రితం ప్రజా గాయకుడు గద్దర్ 'రంగుల కల' (1983) చిత్రం కోసం పాడిన 'మదనా సుందారి మదనా సుందారి..' అంటూ సాగే పాటని స్ఫూర్తిగా తీసుకుని 'కొమురం భీముడో' సాంగ్ ని ట్రిపుల్ ఆర్ కోసం రాయించినట్టుగా స్పష్టంగా తెలుస్తోంది. పదాలు మారినా ఆ పాట టెంపోని ఫాలో అవుతూ ఈ పాటని రాశారు. ఇదిలా వుంటే ఈ పాటని స్ఫూర్తిగా తీసుకుని ఎన్టీఆర్ పై చిత్రీకరించిన 'కొమురం భీముడో..' సాంగ్ ఇప్పుడు నెట్టింట ఓ రేంజ్ లో వైరల్ అవుతోంది. ఈ పాటని పలు స్టేజ్ లపై స్ఫూఫ్ లుగా ప్రదర్శిస్తూ ఫ్యాన్స్ మరింత వైరల్ చేస్తున్నారు. తెలుగుతో పాటు ఐదు భాషల్లో విడుదలైన 'ట్రిపుల్ ఆర్'లోని ఈ పాట దేశ వ్యాప్తంగా వున్న అన్ని భాషలకు చెందిన ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటోంది. తాజాగా ఒడిశాకు చెందిన కొంత మంది యువకులు ఈ పాటకు స్ఫూఫ్ ని చేశారు. ఓ అభిమాని ఎన్టీఆర్ లా కట్టేసి మరో అభిమాని రమ్ చరణ్ లా బ్రిటీష్ అధికారిగా మారి కొరడాతో కొడుతూ ఈ పాటని రీక్రియేట్ చేసిన తీరు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అంతే కాకుండా కొంత మంది ఎన్టీఆర్ పులి ఫైట్ ని కూడా రీక్రియేట్ చేస్తూ ఆ వీడియోలని నెట్టింట పోస్ట్ చేస్తున్నారు. సినిమాపై రోజు రోజుకూ క్రేజ్ తగ్గుతున్నా ఎన్టీఆర్ పై చిత్రీకరించిన 'కొమురం భీముడో' సాంగ్ మాత్రం వైరల్ అవుతుండటం విశేషం.



# జీఏ2 లో రష్మిక భారీ బడ్జెట్ సినిమా..?




టాలీవుడ్ స్టార్ ప్రొడక్షన్ హౌసెస్ లలో గీతా ఆర్ట్స్ ఒకటి. తెలుగులోనే కాకుండా హిందీ తమిళ చిత్రాలను కూడా నిర్మిస్తూ గత కొన్నేళ్లుగా ఎన్నో బ్లాక్ బస్టర్స్ – సూపర్ హిట్స్ అందుకున్నారు నిర్మాత అల్లు అరవింద్. ఈ క్రమంలో గీతా ఆర్ట్స్ కు అనుబంధ సంస్థగా 'గీతా ఆర్ట్స్ 2 పిక్చర్స్' బ్యానర్ ను స్థాపించారు నిర్మాత బన్నీ వాసు.'100% లవ్' సినిమాతో నిర్మాతగా ఘనవిజయం సాధించిన బన్నీ వాస్.. జీఏ2 పిక్చర్స్ పతాకంపై ఇప్పటి వరకు అనేక విజయవంతమైన చిత్రాలను నిర్మించారు. అక్కినేని నాగచైతన్య – నాని – విజయ్ దేవరకొండ – అఖిల్ అక్కినేని – సాయి ధరమ్ తేజ్ వంటి హీరోలకు హిట్లు అందించారు.అల్లు అరవింద్ సమర్పణలో ఇప్పటి వరకు ఈ బ్యానర్ లో 'భలే భలే మగాడివోయ్' 'గీత గోవిందం' 'టాక్సీవాలా' 'ప్రతిరోజు పండగే' 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' వంటి సూపర్ హిట్ సినిమాలు రూపొందించబడ్డాయి. ఇలా వరుస విజయాలతో సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ అనిపించుకున్న వాసు.. మంచి అభిరుచి గల నిర్మాతగా పేరు తెచ్చుకున్నారు.అయితే ఇప్పుడు తన నిర్మాణంలో హై బడ్జెట్ సినిమాలతో పాటుగా చిన్న చిత్రాలు.. మీడియం రేంజ్ సినిమాలను కూడా తీయాలని నిర్మాత ప్లాన్ చేస్తున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతం ఉం2 పిక్చర్స్ బ్యానర్ లో నాలుగు మీడియం రేంజ్ సినిమాలతో పాటుగా ఓ పెద్ద చిత్రం నిర్మించ బడుతునా న్నయి.గోపీచంద్ – రాశీఖన్నా జంటగా మారుతి దర్శకత్వంలో 'పక్కా కమర్షియల్' అనే సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. యూవీ క్రియేషన్స్ తో కలిసి బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీని 2022 జులై 1న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.అలానే అల్లు శిరీష్ – అను ఇమ్మాన్యుయేల్ హీరోహీరోయిన్లుగా రాకేష్ శశి దర్శకత్వంలో 'ప్రేమ కాదంట' అనే న్యూ ఏజ్ రొమాంటిక్ లవ్ స్టోరీని తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. వీలైనంత త్వరగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.ఇక నిఖిల్ సిద్ధార్థ్ – అనుపమ పరమేశ్వరన్ జంటగా '18 పేజెస్' అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పల్నాటి సూర్య ప్రతాప్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకి సుకుమార్ రైటింగ్స్ నిర్మాణ భాగస్వామిగా ఉంది. దీనికి దర్శకుడు సుకుమార్ ఈ చిత్రానికి కథ – స్క్రీన్ ప్లే అందిస్తుండటం విశేషం. ఈ మూవీని సమ్మర్ లోనే రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నాయి.కిరణ్ అబ్బవరం హీరోగా 'వినరో భాగ్యము విష్ణు కథ' అనే సినిమా నిర్మాణం జరుపుకుంటోంది.

# భగభగ మండే ఎండలో నేచురల్ స్టార్ చిందులు

గత ఏడాది వరుసగా రెండు సూపర్ హిట్ లని సొంతం చేసుకున్న క్రేజీ హీరో నేచురల్ స్టార్ నాని ఈ ఏడాది కూడా మరో రెండు క్రేజీ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇప్పటికే ఆయన యంగ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయతో చేస్తున్న రొమాంటిక్ కామెడీ డ్రామా 'అంటే సుందరానికి' చిత్రీకరణ పూర్తి చేసుకుని రిలీజ్ కి రెడీ అవుతోంది. మరో మూవీని హీరో నాని కొత్త దర్శకుడితో ఇటీవలే ప్రారంభించారు. 'దసరా' పేరుతో రూపొందుతున్న మాసీవ్ యాక్షన్ డ్రామా ఇది. ఈ చిత్రం ద్వారా శ్రీకాంత్ ఓదెల దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు.శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ పై యువ నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ దశలో వుంది. కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తున్నారు. 'నేను లోకల్' వంటి సక్సెస్ ఫుల్ మూవీ తరువాత నాని కీర్తి సురేష్ కలిసి నటిస్తున్న సినిమా ఇది. తెలంగాణ కరీంనగర్ జిల్లా సమీపంలోని పెద్ద పల్లి జిల్లాలోని గోదావరిఖని నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. కోల్ మైన్స్ లో పని చేసే వ్యక్తిగా మాసీవ్ పాత్రలో హీరో నాని కనిపిస్తున్నారు.హీరో నాని నటిస్తున్న తొలి పాన్ ఇండియా మూవీ ఇది. నాని కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో తెలుగులో రూపొందుతున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో పాన్ ఇండియా వైడ్ గా రిలీజ్ చేయబోతున్నారు.ప్రస్తుతం ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ పెద్ద పల్లి జిల్లాలోని గోదావరి ఖనిలో జరుగుతోంది. హీరో నానిచ కీర్తి సురేష్ పాల్గొనగా ప్రముఖ కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్ నేతృత్వంలో ఓ భారీ సెటప్ తో ఓ పాటని చిత్రీకరిస్తున్నారు. ఇటీవల 'ట్రిపుల్ ఆర్' కోసం ప్రేమ్ రక్షిత్ కొరియోగ్రఫీ అందించిన 'నాటు నాటు ' సాంగ్ పాపులర్ అయిన విషయం తెలిసిందే.బొగ్గుగని నేపథ్యంలో చిత్రీకరిస్తున్న ఈ పాట కోసం టీమ్ అంతా చాలా శ్రమిస్తోందట. కారణం అసలే ఎండాకాలం.. పైగా బొగ్గు గని పరిసరాల్లో సాంగ్ అంటే మామూలు విషయం కాదు.. బయటి టెంపరేచర్ కి మించి అక్కడ వేడి వుంటుంది. అలాంటి వాతావరణంలో ప్రస్తుతం 'దసరా' చిత్రం కోసం నాని కీర్తి సురేష్ లపై ఓ భారీ సాంగ్ ని ప్రేమ్ రక్షిత్ తెరకెక్కిస్తున్నారు. భారీ గ్రాండ్ స్కేల్ లో చిత్రీకరిస్తున్న ఈ పాట లో 500 డాన్సర్ లు పాల్గొంటున్నారు. దీంతో ఈ సాంగ్ ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. నాని నటించిన చిత్రాలలో ఇంత వరకు ఈ రేంజ్ లో డాన్సర్ లని ఉ పయోగించకపోవడంతో ఈ పాట సినిమాకు ప్రత్యేక హైలైట్ గా నిలుస్తుందని చెబుతున్నారు.ఇటీవల 'స్పార్క్ ఆఫ్ దసరా' పేరుతో విడుదల చేసిన ఫస్ట్ గ్లింప్స్ సినిమాపై ఇప్పటికే అంచనాల్ని పెంచేసింది. నాని గల్లలుండీ కట్టుకుని బన్నీ'పుష్ప' తరహా మాసీవ్ గెటప్ లో కనిపించడంతో ఫస్ట్ గ్లింప్స్ కి టెర్రిఫిక్ రెస్పాన్స్ లభించింది. సింగరేణి కోల్ మైన్స్ నేపథ్యంలో సాగే ఈ మూవీలో నాని పాత్ర మాసీవ్ గా సాగుతూనే చాలా పవర్ ఫుల్ గా వుంటుందని తెలుస్తోంది. మాసీవ్ యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న ఈ చిత్రంలోని కీలక పాత్రల్లో వహీదా రెహమాన్ సముద్రఖని సాయి కుమార్ రోషన్ మాథ్యూ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం సంతోష్ నారాయణన్ ఫొటోగ్రఫీ సత్యన్ సూర్యన్ ఎడిటింగ్ నవీన్ నూలి.



# రెండు భారీ రికార్డులపై కన్నేసిన రోహిత్ శర్మ



ఐపీఎల్ 2022 సీజన్లో ఇవాళ (ఏప్రిల్ 13) మరో ఆసక్తికర సమరం జరుగనుంది. ప్రస్తుత సీజన్లో ఆడిన 4 మ్యాచ్ల్లో ఓడి, పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్.. పటిష్టమైన పంజాబ్ కింగ్స్తో తలపడనుంది. పూణేలోని ఎంసీఏ స్టేడియంలో జరుగనున్న ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభంకానుంది. ఈ కీలక సమరానికి ముందు ముంబై ఇండియన్స్ కెప్టెన్ రోహిత్ శర్మ రెండు భారీ రికార్డులపై కన్నేశాడు. పంజాబ్తో మ్యాచ్లో హిట్మ్యాన్ మరో 25 పరుగులు చేస్తే పొట్టి క్రికెట్లో అతిపెద్ద మైలురాయిని చేరుకుంటాడు. టీ20 ఫార్మాట్లో ఇప్పటివరకు 9975 పరుగులు (372 మ్యాచ్ల్లో) సాధించిన రోహిత్.. నేటి మ్యాచ్లో మరో పాతిక పరుగులు చేస్తే ప్రపంచ క్రికెట్లో 10000 పరుగుల మార్కును అందుకున్న ఏడో బ్యాటర్గా రికార్డుల్లోకెక్కుతాడు. టీమిండియా నుంచి విరాట్ కోహ్లి, ఓవరాల్గా మరో ఐదుగురు మాత్రమే టీ20ల్లో ఈ అరుదైన మైలురాయిని అధిగమించగలిగారు. విండీస్ విధ్వంసకర యోధుడు, యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ 463 మ్యాచ్ల్లో 14562 పరుగులతో టీ20ల్లో టాప్ రన్ స్కోరర్గా చలామణి అవుతుండగా, పాక్ వెటరన్ ప్లేయర్ షోయబ్ మాలిక్ (472 మ్యాచ్ల్లో 11698 పరుగులు), విండీస్ స్టార్ ఆల్రౌండర్ కీరన్ పోలార్డ్ (582 మ్యాచ్ల్లో 11430 పరుగులు), ఆసీస్ కెప్టెన్ అరోన్ ఫించ్ (347 మ్యాచుల్లో 10444 పరుగులు), టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి (328 మ్యాచుల్లో 10326 పరుగులు), ఆసీస్ వెటరన్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ (10308 పరుగులు) వరుసగా రెండు నుంచి ఆరు స్థానాల్లో కొనసాగుతున్నారు. ఈ రికార్డుతో పాటు నేటి మ్యాచ్కు ముందు హిట్మ్యాన్ను మరో రికార్డు కూడా ఊరిస్తుంది. పంజాబ్తో మ్యాచ్లో రోహిత్ మరో ఫోర్ బాదితే ఐపీఎల్లో 500 ఫోర్లు పూర్తి చేసిన ఐదో బ్యాటర్గా రికార్డుల్లోకెక్కనున్నాడు. ఇదిలా ఉంటే, ప్రస్తుత ఐపీఎల్ సీజన్లో నాలుగు వరుస పరాజయాలతో కుంగిపోయి ఉన్న ముంబై ఇండియన్స్ ఈ మ్యాచ్లో ఎలాగైనా గెలవాలని పట్టుదలగా ఉంది. మరోవైపు సీజన్లో ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్ల్లో 2 విజయాలు మరో 2 అపజయాలను ఎదుర్కొన్న పంజాబ్ కింగ్స్ సైతం ఈ మ్యాచ్ను సీరియస్గా తీసుకుంటుంది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**